RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 226 పేజీలు - 08 బుధవారం 09 జులై 2025

## సిటీ సివిల్ కోర్టుకు బాంబు బెదిరింపు

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై8:** నగరంలోని పాతబస్తీ సిటీ సివిల్ కోర్టు ప్రాంగణంలో మంగళ వారం ఉదయం బాంబు బెదిరింపు ఫోన్ కాల్ కలకలం సృష్టించింది. ఈ ఘటనతో కోర్టు పరిసరాల్లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. భద్రతా దళాలు, పోలీసులు అప్రమత్తమవుతూ, కోర్టులోని అన్ని కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ ఫోన్ కాల్ వస్తూనే అధికారులు ఎలాంటి ప్రమాదం జరుగకుండా అతి వేగంగా స్పందించారు. చీఫ్ మెజిస్ట్రేట్ కోర్టును వెంటనే ఖాళీ చేయించి, తనిఖీలకు అనుమతిని ఇచ్చారు. అనంతరం కోర్టు ప్రాంగణంలోని అన్ని కోర్టులను మూసివేసి, అక్కడ ఉన్న న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కేసుల కోసం వచ్చిన ప్రజలను వెంటనే బయటకు పంపించారు. బాంబు బెదిరింపుతో అప్రమత్తమైన బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లు సిటీ- సివిల్ కోర్టు ప్రాంగణానికి చేరుకొని తనిఖీలు ప్రారంభించాయి. ప్రతి కోణాన్ని సమీక్షిస్తూ, కోర్టు భవనం అంతటా జాగ్రత్తగా తనిఖీలు చేపట్టారు. కోర్టు సమీపంలోని పాత సీపీ కార్యాలయం ఉండటంతో భద్రతను మరింత కఠినంగా పర్యవేక్షిస్తున్నారు. ఈ అనూహ్య ఘటనపై అధికారులు పరిస్థితిని సమీక్షిస్తూ, ఫోన్ కాల్ ఉద్భవించిన మూలాన్ని గుర్తించే పనిలో ఉన్నారు. ఈ బెదిరింపు కాల్ నకిలీగా ఉందా లేదా వాస్తవమైనదా అనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. స్థానికులు, న్యాయవాదులు, కోర్టు ఉద్యోగుల్లో భయాందోళనలు వ్యక్తమయ్యాయి.





## ఢిల్లీలో బిజీగా

- పలువురు కేంద్రమంత్రులతో భేటీ
- సరిపడా యూరియా విడుదల చేయాలని నడ్డాకు వినతి
- జహీరాబాద్ ఇండస్ట్రియల్ సిటీకి సహకరించాలని గోయల్‌కు అభ్యర్థన

# సిఎం రేవంత్

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూలై8:** న్యూఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్ వరుసగా భేటీ-అయ్యారు. అందులోభాగంగా జెపి నడ్డా, పీయూష్ గోయల్‌లతో భేటీ అయ్యారు. తెలంగాణ రాష్ట్ర అవసరాలకు కేటాయించిన యూరియాను సకాలంలో సరఫరా చేయాలని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జె.పి.నడ్డాకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మిగతావి 2లో



## రాష్ట్రపతి,మాజీ రాష్ట్రపతి పేర్లు తప్పుగా ఉచ్చారణ

- ఛత్తీస్‌గడ్ పర్యటనలో ఖర్గే వ్యాఖ్యలపై బిజెపి విమర్శలు

**తొలి అక్షరం/రాయ్‌పూర్, జులై 08:** ఛత్తీస్‌గఢ్‌లోని ఓ సభలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రసంగిస్తూ.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ మిగతావి 2లో

## శాంతియుతంగా బోనాల జాతర నిర్వహణ

- బోనాల ఉత్సవాలపై సమీక్షలో మంత్రి పొన్నం





# కెటిఆర్ లెక్కలకు సమాధానం ఉంది

- అసెంబ్లీలో ఏ అంశమైనా చర్చిస్తాం
- కృష్ణా, గోదావరి జలాలపై చర్చకు సిద్ధమే
- అసత్యాలతో ప్రజలను మభ్య పెట్టలేరు
- కెటిఆర్ విమర్శలపై భట్టి ప్రతి విమర్శలు
- మానుకోటలో పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ

**తొలి అక్షరం/మహబూబాబాద్,జూలై8:** బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ లెక్కలు తీసుకొని అసెంబ్లీకి వస్తే ఏ అంశమైనా చర్చించడానికి సిద్దంగా ఉన్నామని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. కృష్ణా, గోదావరి బేసిన్ జలాలపై చర్చకు ఎప్పుడైనా సిద్ధమేనని సవాల్ విసిరారు. కాళేశ్వరం నిర్మించి మిగతావి 2లో

## మాట తప్పడం రేవంత్‌కు అలవాటే...

- ☛ఆరు గ్యారెంటీలు..420 హామీలో మోసం
- ☛నీళ్లు ఆంధ్రాకు...నిధులు ఢిల్లీకి.. నియామకాలు సొంతవారికి
- ☛ప్రెస్‌క్లబ్ వద్ద కెటిఆర్ బృందం హంగామా



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై8:** తెలంగాణ ఉద్యమం,పోరాటం నీళ్లు, నిధులు, నియామకాల కోసమే అన్నది అందరికీ తెలుసని, కాంగ్రెస్ కూడా ఇప్పుడు అదే అనుసరిస్తోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ఎద్దేవా చేశారు. నీళ్లేమో ఆంధ్రాకు, నిధులు రాహుల్‌కు, నియామకాలు కొందరు తాబేదార్లకు అప్పగిం చారని మండిపడ్డారు. మాట తప్పడం సీఎం రేవంత్‌రెడ్డికి అలవాటేనని కేటీఆర్ అన్నారు. రైతు సంక్షేమం తదితర అంవాలపై చర్చకు సిద్ధమంటూ ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరిన కేటీఆర్ మంగళవారం ఉదయం ప్రెస్‌క్లబ్ వద్దకు వచ్చారు. మిగతావి 2లో



## అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం

- రాంగ్‌రూట్‌లో వచ్చి కారును ఢీకొన్న ట్రక్కు
- ప్రమాదంలో దంపతులు, ఇద్దరు పిల్లల మృతి
- కారులో మంటలు చెలరేగడంతో నలుగురి దేహాలు బుగ్గి

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై8:** అమెరికాలోని గ్రీన్‌కౌంటీలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన ఒకే కుటుంబంలోని నలుగురు సజీవ దహనమయ్యారు. విహారయాత్రలో భాగంగా తమ కుటుంబ సభ్యుల మిగతావి 2లో

## నీట మునిగిన బ్యాంకుకు కాపలా..?

- బంగారం, నగదు దొంగల పాలుకాకుండా చర్యలు
- కుక్క అరుపుతో బతికిన పలువురు గ్రామస్థులు
- హిమాచల్‌లో వరదలతో అతలాకుతలం



**తొలి అక్షరం/సిమ్లా, జులై 08:** హిమాచల్‌లో కురుస్తోన్న భారీ వర్షాలతో మండి జిల్లా తీవ్రంగా ప్రభావితమైంది. కాగా.. రుతుపవనాల రాకతో జూన్ 20 నుంచి కురుస్తున్న వర్షాలకు హిమాచల్‌లో 70 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. పలువురి ఆచూకీ గల్లంతయిందని రాష్ట్ర విపత్తు నిర్వహణ విభాగం వెల్లడించింది. భారత వాతావరణ విభాగం మిగతావి 2లో




## సిగాచి పరిశ్రమలో ఎన్‌డిఎంఎం బృందం పరిశీలన

- యాజమాన్యం నిర్లక్ష్యమేకారణమని వ్యాఖ్య
- క్షతగాత్రుల్లో చికిత్స పొందుతూ మరో ఇద్దరు మృతి

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై8:** పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో ఘోర ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ-(ఎన్‌డిఎంఎ) బృందం పరిశీలించింది. అనంతరం నిర్వహణలోపాలపై సిగాచీ యాజమాన్యంపై ఎన్‌డిఎంఎ ప్రశ్నల వర్షం కురిపించింది. యాజమాన్యం సరిగ్గా సమాధానం ఇవ్వకపోవడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సంస్థ అధికారుల స్పందనపై బృందం అసంతృప్తి వ్యక్తం చేసింది. రసాయన పరిశ్రమ గురించి తమకు తెలుసని, పేలుడు ఎలా సంభవించిందో చెప్పాలని వ్యాఖ్యా నించింది. ప్రమాదానికి యాజమాన్య నిర్లక్ష్యమే కారణమని ప్రాథమికంగా అంచనా వేసింది. ఇదిలావుంటే సిగాచీ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో ఇప్పటివరకూ మిగతావి 2లో

## నేపాల్-చైనా సరిహద్దులో కూలిన వంతెన..

- 18 మంది గల్లంతు



**తొలి అక్షరం/కాఠ్‌మాండు,జూలై8:** రుతుపవనాల కారణంగా కురుస్తున్న భారీ వర్షాలతో నేపాల్‌లో వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. నేపాల్-చైనా మధ్య ఉన్న మైత్రి వంతెన బోటెకోషి వద్ద మంగళవారం కొట్టుకుపోయింది. ఈ వరదల కారణంగా 12 మంది నేపాలీలు, 6 మంది చైనీయులు గల్లంతయ్యారు. కాట్‌మాండుకు ఈశాన్యంగా 120 కిమీ దూరంలో ఉన్న ఈ వంతెన వరద బీభత్సంతో మంగళవారం తెల్లవారు జామున 3.15 గంటల సమయంలో కూలిపోవడంతో సరిహద్దులో ట్రాఫిక్ దెబ్బ తింది. తప్పిపోయిన వారి కోసం గాలింపు కొనసాగుతోంది. ఇద్దరు పోలీస్ అధికారులతోపాటు మొత్తం 11 మిగతావి 2లో

# రాష్ట్రపతి,మాజీ రాష్ట్రపతి పేర్లు తప్పుగా ఉచ్చారణ

(మొదటి పేజీ తరువాయి)

కోవింద్ పేర్లను తప్పుగా ఉచ్చరించారు. ఈ అంశంపై బీజేపీ నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నారు. రాయ్‌పూర్‌లోని సైన్స్ గ్రౌండ్‌లో జరిగిన ప్రసంగానికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఖర్గే రాష్ట్రపతిని 'ముర్మా జీ' అని ఉచ్చరించారు. అయితే.. ఆయన వెంటనే సరిదిద్దుకుని 'ముర్ము' అని పలికారు. కొన్ని సెకన్ల తర్వాత.. మళ్ళీ మాజీ రాష్ట్రపతి పేరును తప్పుగా ఉచ్చరించారు. 'కోవింద్'ను'కోవిడ్' అని పలికారు. ఛత్తీస్‌గఢ్ అడవుల్లో పెద్ద ఎత్తున చెట్ల నరికివేత అంశంపై మాట్లాడుతూ మల్లికార్జున ఖర్గే ఈ తప్పు చేశారు. బీజేపీ, దాని పారిశ్రామిక మిత్రులు భూమిని లాక్కుంటు న్నారని ఆయన ఆరోపించారు.'మన నీరు, అడవి, భూమిని కాపాడుకోవాలి. మనం ఐక్యంగా ఉండాలి. వారు (బీజేపీ) (ద్రౌపది) ముర్మాను రాష్ట్రపతిగా, (రామ్ నాథ్) కోవిడ్ (కోవింద్) ను రాష్ట్రపతిగా చేశామని అంటున్నారు. కానీ మన వనరులను, మన అడవి, నీరు, భూమిని దొంగిలించడానికి ప్రయత్నిస్తున్నారు. నేడు, అదానీ, అంబానీ వంటి వ్యక్తులు దానిని స్వాధీనం చేసుకుంటున్నారని ఖర్గే వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ చీఫ్ పై బీజేపీ తీవ్ర విమర్శలు గుప్పించింది. ఆయన చేసిన తప్పును మహిళా, దళిత, గిరిజన వ్యతిరేకి అని అభివర్ణించింది. బీజేపీ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధ్యక్షురాలు ద్రౌపది ముర్ముపై అభ్యంతరకరమైన పదాలను ఉపయోగించారు. మొత్తం గిరిజన సమాజం దీనిని ఖండిస్తోంది. మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ ను ఉద్దేశించి కూడా ఆయన కోవిడ్ లాంటి పదాలను ఉపయోగించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ముర్మా జీ అని, కోవింద్ జీని కోవిడ్ జీ అని పిలవడం కాంగ్రెస్‌కు ఎస్సీ, ఎస్టీ వర్గాల పట్ల తీవ్ర ద్వేషాన్ని తెలియజేస్తుందని అన్నారు.

# శాంతియుతంగా బోనాల జాతర నిర్వహణ

**- బోనాల ఉత్సవాలపై సమీక్షలో మంత్రి పొన్నం**



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై8:** ఆషాఢ మాస బోనాల జాతర ఉత్సవాలు శాంతియుతంగా కొనసాగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్ అంబర్‌పేట్‌లో బోనాల జాతర ఉత్సవాలపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.. పోలీసు, రెవెన్యూ, దేవాదాయశాఖ, జీహెచ్ఎంసీ, అగ్నిమాపక, విద్యుత్తు, జలమండలి ఇతర విభాగాల అధికారులు ఒక ప్రణాళికతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు- పూర్తి చేయాలని సూచించారు. అంబర్‌పేట్‌లో నూతనంగా నిర్మించిన ÷-లపై ఓవర్, సర్వీస్ రోడ్లపై ఏర్పడిన గుంతలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జంట నగరాల్లో జరిగే బోనాల ఉత్సవాలకు ప్రభుత్వం తరఫున మంత్రులు పట్టు- వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. దొంగతనాలు, శాని-టైజేషన్, మహిళల భద్రత కోసం ప్రత్యేక బృందాల ఏర్పాటు-కు మంత్రి ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నేత వి హనుమంతరావు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, పోలీసు ఉన్నతాధికారులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

దగ్గరికి వెళ్లి తిరిగివస్తున్న క్రమంలో రాంగ్ రూట్‌లో వచ్చిన ట్రక్కు ఢీకొనడంతో ఈ ఘోర ప్రమాదం జరిగింది. కారులో మంటలు చెలరేగడంతో దంపతులు, వారి ఇద్దరు పిల్లలు దుర్మరణం చెందారు. మృతులు హైదరాబాద్‌లోని తిరుమలగిరికి చెందినవారుగా గుర్తించారు. స్థానిక జూపిటర్ కాలనీకి చెందిన బెజిగం శ్రీవెంకట్(40), కొంపల్లి మున్సిపాలిటీ పరిధి ఎన్‌సీఎల్ నార్త్ ఎవెన్యూకు చెందిన చొల్లేటి తేజస్విని(36)కి 2013లో వివాహమైంది. ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు. వీరికి సిద్ధా(9), మృదా(7) అనే ఇద్దరు పిల్లలున్నారు. మూడున్నరేళ్ల కిందట శ్రీవెంకట్ ఉద్యోగరీత్యా అమెరికాలోని డాలస్ వెళ్లారు. ఇటీవల సెలవులు రావడంతో శ్రీవెంకట్ కుటుంబం అట్లాంటా వెళ్లింది. ఆదివారం తెల్లవారుజామున శ్రీవెంకట్, తేజస్వినిలు తమ పిల్లలతో కలిసి కారులో డాలస్‌కు తిరుగు ప్రయాణమయ్యారు. గ్రీన్‌కౌంటీ- వద్దకు రాగానే ప్రమాదం జరిగింది. రాంగ్ రూట్‌లో దూసుకొచ్చిన మినీ ట్రక్కు వెంకట్ కారును ఢీకొంది. కారులో మంటలు చెలరేగడంతో మృతదేహాలు బూడిదైనట్లు బంధువులు తెలిపారు. ప్రమాద స్థలంలో శ్రీవెంకట్ కుమారుడు సిద్ధార్థ పాఠశాల ఐడీ కార్డు లభ్యమైంది. దీని ఆధారంగా పాఠశాలకు వెళ్లి ఆరా తీయగా శ్రీవెంకట్ చిరునామా దొరికింది. ఆయన నివాసానికి వెళ్లగా తాళం వేసి ఉంది. నలుగురూ అట్లాంటాలోని దీపిక ఇంటికి వెళ్లినట్లు- తెలుసుకుని ఆమెకు సమాచారం ఇచ్చారు. ప్రమాద స్థలంలో సిద్ధార్థ మృతదేహంలో కొంత భాగం లభ్యమైంది. పోలీసులు డీఎన్‌ఏ నమూనాలు సేకరించి ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు.

# ఢిల్లీలో బిజీగా సీఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం కలిశారు. వానా కాలం సీజన్‌కు సంబంధించి ఏప్రిల్-జూన్ నెలల మధ్య 5 లక్షల మెట్రిక్ టన్నులకు గానూ కేవలం 3.07 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేశారని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. రాష్ట్రంలో ప్రాజెక్టులకు నీరు రావడం.. సాగు పనులు జోరుగా సాగుతున్నందున యూరియా సరఫరాలో ఆటంకాలు తలెత్తకుండా చూడాలని కోరారు. జులై నెలకు సంబంధించి 63 వేల మెట్రిక్ టన్నులు దేశీయంగా ఉత్పత్తి అయిన యూరియా, 97 వేల మెట్రిక్ టన్నుల విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న యూరియా రాష్ట్రానికి సరఫరా చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం 29 వేల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే చేశారని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. దేశీయంగా ఉత్పత్తి అవుతున్న యూరియా కోటాను తెలంగాణకు పెంచాలని సీఎం కోరారు. యూరియా సరఫరాకు సంబంధించి రైల్వే శాఖ తగిన రేక్‌లు కేటాయించడం లేదని... వాటి సంఖ్య పెంచాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రమంత్రితో సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ క్రీడా సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్‌దర్శి రఘునందన్‌రావు, కేంద్ర పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని ఆయనకు సీఎం వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని జహీరాబాద్ ఇండస్ట్రీయల్ స్మార్ట్ సిటీ- అభివృద్ధికి సహకరించాలని కోరారు. అందులోభాగంగా జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, అమలు ట్రస్ట్ ఆమోదించిన రూ. 596. 61 కోట్లను త్వరగా విడుదల చేయాలని కేంద్ర మంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు. స్మార్ట్ సిటీకి అవసరమైన నీటి సరఫరా, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలకు ఆర్థిక సహాయం అందించాలని అడిగారు. హైదరాబాద్ - వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో భాగంగా వరంగల్ విమానాశ్రయానికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని ఈ సందర్భంగా సీఎం రేవంత్ అభ్యర్థించారు. హైదరాబాద్ - బెంగళూరు ఏరో డిఫెన్స్ కారిడార్ మంజూరు చేయాలని కోరారు. అలాగే హైదరాబాద్ - విజయవాడ పారిశ్రామిక కారిడార్ ఫిజిబిలిటీని అధ్యయనం చేస్తున్నట్లు కేంద్ర మంత్రి దృష్టికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. ఆదిభట్లలో అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో ప్రత్యేక రక్షణ, ఏరోస్పేస్ పార్కును తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు- చేసిందని.. ఈ నేపథ్యంలో హైదరాబాద్ - బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌ను ఏరో-డిఫెన్స్ కారిడార్‌గా మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. పెట్టుబడులకు సిద్ధంగా ఉన్న వంద ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కుల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పిస్తామని.. వాటికి సైతం మోదీ ప్రభుత్వం మద్దతుగా నిలవాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పీయుష్ గోయెల్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

# కెటిఆర్ లెక్కలకు సమాధానం ఉంది

(మొదటి పేజీ తరువాయి)

పది ఎకరాలకు కూడా నీళ్లు ఇవ్వలేదని, అసత్యాలు మానకపోతే.. బిఆర్ఎస్ కు డిపాజిట్లు రావని అన్నారు. నోరుందికదా అని కెటిఆర్ ఏది పడితే అది మాట్లాడమేనా? అని భట్టి ప్రశ్నించారు. సిఎం రేవంత్ రెడ్డి ఒకరికి సవాల్ విసిరితే మరొకరు బయటకు వచ్చారని అన్నారు. మహబూబాబాద్‌లో లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. రూ. లక్ష రుణమాఫీ విషయంలో మాజీ సిఎం కెసిఆర్ రెండుసార్లు మోసం చేశారని మండిపడ్డారు. తొలిసారి రుణమాఫీ పూర్తి చేసేందుకు ఐదేళ్ల సమయం తీసుకున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ నేతలు పదేళ్లలో రూ.లక్ష కోట్లు- దోచుకున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రం వాళ్ల సొత్తు అన్నట్లు- కేసీఆర్ కుటుంబం వ్యవహరిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి సలహాదారు, మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి మండిపడ్డారు. 'తెలంగాణలో సంక్షేమ పనులు అభివృద్ధిని చూడలేని గత పాలకులు అవాకులు చెవాకులు పేలుతున్నారు. పేదలు తినే ప్రతి బుక్కలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కనబడుతుంది. గత పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు. 14వ తేదీన 40 లక్షల మందికి రేషన్ కార్డులు ఇస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం కష్టపడి పని చేస్తుంది. ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త గర్వంగా గల్లా ఎగిరేసుకోవచ్చని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లాలో 'ప్రజాపాలన ప్రగతిబాట' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ- కేంద్రంలో ప్రజాపాలన ప్రగతిబాట బహిరంగ సభలో మంత్రి సీతక్క మాట్లాడుతూ... 'డ్వాక్రా మహిళలకు 25 వేల కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలు అందజేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. మహబూబాబాద్ నగరంలో మహిళ శక్తి భవనాన్ని ఏర్పాటు- చేస్తున్నాం. మహిళల కోసం 500 రూపాయలకు గ్యాస్ ఇస్తున్నాం. మహిళల సంక్షేమం ఇందిరమ్మ రాజ్య లక్ష్యం. ఆడబిడ్డలు సంతోషంగా ఉంటే ఆ ఇళు ్ళ, ఊరు బాగుంటు-ంది. పేదలు కరెంట్ బిల్లులు కట్టలేదని విద్యుత్ సరఫరా నిలిపివేసిన చరిత్ర గత బీఆర్ఎస్ ప్రభుత్వానిది. మా ప్రభుత్వం అదే పేదలకు ఉచిత విద్యుత్ ఇస్తుందని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నాయి. గత పాలకుల కుటుంబాలు కోటీశ్వరులు అయ్యారు తప్ప.. పేదల బతుకులు బాగుపడలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తు పెట్టుకోవాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని మంత్రి కొండా సురేఖ అన్నారు.

# మాట తప్పడం రేవంత్‌కు అలవాటే...

(మొదటి పేజీ తరువాయి)

ఆయన వెంట మాజీమంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు. చర్చ కోసం ఓ కే÷-చీలో సిఎం కోసం అంటూ ఖాళీగా పెట్టారు. ఈ సందర్భంగా కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ అరాచక పాలనలో రైతులు ఇబ్బంది పడుతున్నారు. దాదాపు 600 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు అంటూ ప్రజలను మోసం చేశారు. బేసిన్ల నాలెడ్జ్, బేసిక్ నాలెడ్జ్ లేని సీఎం చర్చకు రావాలి. బహిరంగ చర్చకు రేవంత్‌రెడ్డి సవాలు విసిరితే మేం వచ్చాం. సవాలు విసిరిన సీఎం ఇక్కడకు ఎందుకు రాలేదు? సీఎం రాకపోతే మంత్రులైనా వస్తారని భావించాం. బహిరంగచర్చకు రావాలని సీఎంకు మరోసారి చెబుతున్నాం. కొత్త తేదీ, ప్రదేశం రేవంత్‌రెడ్డి చెబితే మేం తప్పకుండా వస్తాం. అసెంబ్లీలో చర్చించేందుకు కూడా మేం సిద్ధంగా ఉన్నాం. మైకులు కట్ చేయకుండా.. పూర్తిగా మాట్లాడే అవకాశం ఇస్తే అసెంబ్లీలో కూడా చర్చకు సిద్ధం అని కేటీఆర్ అన్నారు. 18 నెలలుగా రైతులను మోసం చేశారని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని కూడా నిలబెట్టుకోకుండా రంకెలేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్‌కు రచ్చ చేయడం తప్ప.. చర్చ చేయడం రాదని ఎద్దేవా చేశారు. రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తే ఆయన చర్చకు రాలేదని, రేవంత్ మాట తప్పుతారని తెలిసినా సవాల్‌ను స్వీకరించామని కేటీఆర్ అన్నారు. తెలంగాణ నిధులు ఢిల్లీకి పోతున్నాయని, రైతులపై సీఎం రేవంత్ రెడ్డికి గౌరవం లేదని ఆరోపించారు. సీఎం ఢిల్లీకి ఎందుకు వెళ్లారని అడిగితే ఎరువుల బస్తాల కోసమని చెబుతున్నారని కేటీఆర్ తెలిపారు. ఎవరికి బస్తాలు మోస్తున్నారో తెలియంది కాదని అన్నారు. రైతుబంధు అందరికీ ఇచ్చేశామని చెప్పుకుంటున్నారని, కొడంగల్‌లో ఎంతమంది రైతులకు రైతుబంధు పడలేదో జాబితా సిద్ధంగా ఉందని చెప్పారు. రైతుల మరణాల జాబితా కూడా తీసుకొచ్చామని, ఆనాటి ఎమర్జెన్సీ పరిస్థితి ఇప్పుడు తెలంగాణలో కనిపిస్తోందని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యమంటే సంక్షేమ పాలన అందిస్తారని అనుకున్నామని అన్నారు. కానీ పోలీస్ పాలన నడుస్తోందన్నారు. గురుకులాల్లో విద్యార్థులు మరణిస్తున్నా పట్టింపు లేదన్నారు. చర్చ కోసం రేవంత్ ఇంటికి రమ్మన్నా వెళ్తామని చెప్పారు. రేవంత్ స్థాయికి కేసీఆర్ అవసరం లేదని, తాము చాలని అన్నారు. కాంగ్రెస్ నేతలకు నిజాయితీ ఉంటే చర్చకు రావాలని, లేదంటే క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ముక్కు నేలకు రాసి కేసీఆర్‌కు క్షమాపణ చెప్పాలన్నారు. కేటీఆర్‌తో చర్చకు వచ్చే సత్తా లేనప్పుడు.. రేవంత్ రెడ్డి మరోసారి సవాల్ చేయొద్దని చెప్పారు. రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్ళింది యూరియా బస్తాల కోసం కాదని, ఏ బస్తాలు మోసి రేవంత్ ముఖ్యమంత్రి పదవిని కాపాడుకుంటున్నారో అందరికీ తెలుసని అన్నారు. రేవంత్ హయాంలో నీళ్ళు ఆంధ్రకు.. నిధులు ఢిల్లీకి.. నియామకాలు రేవంత్ తొత్తులకు దక్కుతున్నాయని అన్నారు. గురువు చంద్రబాబు కోసం తెలంగాణ నీళ్లను ఆంధ్రకు పంపుతున్నారని ఆరోపించారు.రేవంత్ మోసాలు చేసి నాలుగు రోజులు తప్పించుకోవచ్చని, కానీ ప్రజలు క్షమించరని కేటీఆర్ అన్నారు.సవాల్ విసిరి మాట తప్పడం సీఎం రేవంత్ రెడ్డికి అలవాటని ఆరోపించారు. 2018లో కొండగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పి, ఆ తర్వాత మాట తప్పాడని గుర్తుచేశారు. అందకుముందు తెలంగాణ భవన్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపై ఈ ప్రభుత్వాన్ని 18 నెలలుగా నిలదీస్తున్నామని కేటీఆర్ అన్నారు. అభివృద్ధిపై చర్చకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డిని ఎన్నో సార్లు ఆహ్వానించాం. అసెంబ్లీలో కాదంటే.. ప్రెస్‌క్లబ్‌లోనైనా చర్చకు రావాలని చెప్పా. రుణమాఫీ, రైతు బోనస్ వంటి అంశాలపై చర్చకు రావాలని ఆహ్వానించా. సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీలో ఉన్నారని తెలిసింది... సీఎం రాకుంటే మంత్రులైనా రావాలి. సీఎం ఇవాళ హాజరుకాకుంటే.. మరో రోజు చర్చకైనా మేం సిద్ధం. సీఎం రేవంత్‌రెడ్డికి వీలైన తేదీ, ప్రదేశం చెప్పాలని అడుగుతున్నాం. అసెంబ్లీలో మైక్ కట్ చేయకుండా మాట్లాడిస్తామని హామీ ఇస్తే.. అసెంబ్లీలో కూడా సిద్ధం. ఈ ప్రభుత్వం ఒక్క హామీని కూడా నెరవేర్చలేదు. రేవంత్‌రెడ్డి తప్పుకొంటే.. అభివృద్ధి అంటే ఏంటో కేసీఆర్ చేసి చూపిస్తారని కేటీఆర్ అన్నారు. మీడియాతో మాట్లాడిన తర్వాత పార్టీ నేతలతో కలిసి సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌కు బయల్దేరారు.

# నీట మునిగిన బ్యాంకుకు కాపలా..?

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలోని పది జిల్లాలకు రెడ్, ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఇదిలాఉంటే.. మండి జిల్లాలోని తునాగ్ ప్రాంతంలోని కోఆపరేటివ్ బ్యాంక్‌ను వరద నీరు ముంచెత్తిన సంగతి తెలిసిందే. అందులో ఉన్న బంగారం, నగదు ఏమైందో..? అని ఆందోళన వ్యక్తమవుతోంది. దాంట్లో ఉన్న బంగారు ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులు కొట్టు-కొనిపోకుండా, దొంగల చేతిలో పడకుండా గ్రామస్థులు కాపలా కాస్తున్నారు. భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడుతుండటంతో హిమాచల్ ప్రదేశ్ ప్రజల జీవితం దుర్భరంగా మారింది. ఎంతోమంది అయినవాళ్లను కోల్పోయి అనాథలుగా మారిపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక కుక్క అరుపు.. 67 మంది ప్రాణాలను కాపాడింది. అక్కడి సియతి గ్రామంలో జూన్ 30న అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో పెద్ద కొండచరియ విరిగిపడింది. ఆ గ్రామస్థుడు ఒకరు మాట్లాడుతూ.. 'మా ఇంటి రెండోఅంతస్తులో ప్రతిరోజు ఓ శునకం నిద్ర పోతుంది. అయితే ఆరోజు ఉన్నట్టుండి అది విపరీతంగా అరవడం మొదలుపెట్టింది. మరోవైపు కుంభవృష్టి వర్షం కురుస్తోంది. ఆ అరుపుల శబ్దానికి నేను లేచి దాని దగ్గరకు వెళ్లాను. పైకి వెళ్లగా ఇంటిగోడకు పగుళ్లు కనిపించాయి. ఇంట్లోకి నీరు రావడం మొదలైంది. దాంతో వెంటనే కుక్కను కూడా కిందికి తీసుకెళ్లి, అందరినీ నిద్ర లేపాను. ఇంటి చుట్టుపక్కల వాళ్ల ఇళ్లకు వెళ్లి వారిని కూడా లేపి, సురక్షిత ప్రాంతానికి వెళ్లమని చెప్పాను. అలా దూరంగా వెళ్లామో, లేదో.. మా గ్రామంపై కొండచరియ విరిగిపడింది. పదుల సంఖ్యలో ఇళ్లు దానికింద నేలమట్టం అయ్యాయి. ఒక నాలుగైదు ఇళ్లు మాత్రం దెబ్బతినకుండా కనిపించాయని ఆయన వెల్లడించారు. ఇళ్లు ధ్వంసం కావడంతో గ్రామస్థులంతా తియంబాలా గ్రామంలోని నైనాదేవి ఆలయంలో ఆశ్రయం పొందుతున్నారు. సర్వం కోల్పోవడంతో అంతా నిరాశలో మునిగిపోయారు. కొందరు హైబీపీతో బాధ పడుతున్నారు.

## సిగాచి పరిశ్రమలో ఎన్‌డిఎంఎం బృందం పరిశీలన

(మొదటి పేజీ తరువాయి)

44 మంది ప్రాణాలు కోల్పోయారు. పాశమైలారం సిగాచీ పరిశ్రమ ప్రమాదంలో మృతుల సంఖ్య 44కు చేరింది. ఈ ఘటనలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిలో మరో ఇద్దరు మృతి చెందారు. పనేషియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆరిఫ్, ధ్రువ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అఖిలేశ్వర్ మృతి చెందారు. ఇవాళ ఇద్దరి మృతితో ఈ ఘటనలో ఇప్పటి వరకూ ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 44కు చేరింది.మరోవైపు నేడు పాశమైలారం సిగాచీ పరిశ్రమకు నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ- బృందం రానుంది. ఘటనా స్థలాన్ని కఊఆ బృందం పరిశీలించనుంది. పరిశ్రమలో పేలుడుకు గల కారణాలపై ఎస్‌డీఎంఏతో కలిసి అధ్యయనం చేయనుంది. ప్రమాదానికి గల కారణాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదిక ఇవ్వనుంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో సూచనలు చేయనుంది.

# నేపాల్-చైనా సరిహద్దులో కూలిన వంతెన..

(మొదటి పేజీ తరువాయి)

మందిని నేపాల్ ఆర్మీ, సాయుధ పోలీస్, నేపాల్ పోలీస్ సంయుక్త బృందం రక్షించినట్లు జాతీయ విపత్తు నివారణ అథారిటీ వెల్లడించింది.వరదల వల్ల భారీ నష్టం జరిగిందని రసూవా జిల్లా ప్రధాన అధికారి అర్జున్ పాడెల్ వెల్లడించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తక్షణం తరలి వెళ్లాలని అధికారులు హెచ్చరించారు. ఈలోగా ధాడింగఖ జిల్లా గజూరి మున్సిపాలిటీ పరిధిలోని త్రిశూలి నది నుంచి రెండు మృతదేహాలను పోలీసులు వెలికి తీయగలిగారు. మునిగి పోయిన రసువగఢి జలవిద్యుత్ ప్రాజెక్టు వద్ద చిక్కుకుపోయిన చైనా జాతీయుడు ఒకరితోపాటు మొ త్తం 22 మంది కార్మికులను,నేపాల్ ఆర్మీ రక్షించగలిగింది. జలవిద్యుత్ ప్రాజెక్టు కూడా పాక్షికంగా దెబ్బతింది.

# భద్రాచలం ఇవోపై దాడి దుర్మార్గం

**• చంద్రబాబు వెంటనే స్పందించాలన్న మంత్రికొండా సురేఖ**



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 8:** భద్రాచలం ఈవో రమాదేవిపై జరిగిన దాడి ఘటనపై మంత్రి కొండా సురేఖ తీవ్రంగా స్పందించారు. ఈవోలపై దాడి చేస్తే ఊరుకునేది లేదన్నారు. దేవాలయ భూములను కబ్జా చేస్తే పీడీ యాక్ట్ పెడతామని హెచ్చరించారు. ఈ సమస్యను పరిష్కరించాలని ఏపీ సీఎం చంద్రబాబును కొండా సురేఖ కోరారు. ఏపీలోని పురుషోత్తపట్నంలో భద్రాచలం రామాలయానికి చెందిన భూముల్లో ఆక్రమణలను అడ్డుకునేందుకు మంగళవారం ఈవోతో పాటు సిబ్బంది వెళ్లారు. ఈవోపై గ్రామస్థులు దాడి చేశారు. దీంతో ఆమె స్పృహ కోల్పోయారు. ప్రస్తుతం ఈవో రమాదేవి భద్రాచలం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ దాడిని తీవ్రంగా పరిగణిస్తున్నామని అన్నారు. ఎపి ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

# ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు



**పెద్ద వంగర జులై 8 (తొలిఅక్షరం):** మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ముద్దాసాని సురేష్ మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేరు వినగానే ప్రతి ఒక్కరికి గుర్తొచ్చే అంశాలు - ఆరోగ్యశ్రీ, 108 అత్యవసర వాహన సేవ, 104 ఆరోగ్య సేవలు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, అన్నీ సామాన్యుడి జీవితానికి సంబంధించి.ఆయన ఆవిష్కరించిన పథకాలు ప్రజల జీవితాల్లో తీరని ముద్ర వేసాయి. ముఖ్యంగా ఆరోగ్య రంగంలో 'ఆరోగ్యశ్రీ' పథకం దేశానికి ఆదర్శంగా నిలిచింది.వైయస్సార్ నేతృత్వంలో కాంగ్రెస్ విజయం వైయస్సార్ 2003లో చేసిన పాదయాత్ర ఆయన ప్రజల మనసును గెలుచుకున్న ఘట్టంగా నిలిచింది. దీని ఫలితంగా 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. తన నిస్వార్థ సేవా ధోరణి, అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా ప్రజల నమ్మకాన్ని తిరిగి పొందిన వైయస్సార్ 2009లో రెండోసారి ముఖ్యమంత్రిగా గెలిచారు. కానీ అదే ఏడాది సెప్టెంబర్ 2న హెలికాప్టర్ ప్రమాదంలో ఆయన మరణం ఆంధ్రప్రదేశ్ ప్రజలను విషాదంలో ముంచింది.అన్నారురాజకీయ జీవితం - ఓటమికి తావులేని నేతగా నిలిచారువైయస్సార్ 31 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎన్నడూ ఓటమిని చూసి చూసి లేరు. ఆయన 6 సార్లు శాసనసభ్యులు గా, 4 సార్లు ఎంపీ గా విజయం సాధించారు. ప్రజలతో నేరుగా మమేకమై, వారి సమస్యలపై నిబద్ధతతో పనిచేసిన నేతగా ఆయనకు ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం ఉంది. ఆయన జయంతిని సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఆయన సేవలు స్మరించుకుంటూ, అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వైయస్సార్ చరిత్రలో ఒక వెలుగు బంగారంలా నిలిచిన నాయకుడు అన్నారుఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రంగ మురళి గౌడ్. మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి జాను. సిననాయక్.సంకపల్లి రవీందర్ రెడ్డి.యూత్ నాయకులు చిలుక సంపత్. నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో చలో సెక్రటేరియట్ కరపత్రాల విడుదల

**● రాష్ట్రంలో విద్యాహక్కు చట్టాన్ని పూర్తిస్థాయిలో నిర్వర్తించాలి: ఆ మ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎండి కుతుబుద్దీన్**




**తొలి అక్షరం/మిర్యాలగూడ ,జులై 8:** నల్గొండ ఆమ్ ఆద్మీ పార్టీ సమక్షంలో తెలంగాణ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు, 10 తారీకు రోజున చలో సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది... పిలుపులో భాగంగా నేడు నల్గొండ జిల్లా పార్టీ కమిటీ సభ్యులచే ,పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేయడం జరిగింది.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నుంచి, నేటికీ విద్యపై సరైన మార్గదర్శకత్వం లేకపోవడం, విద్య హక్కు చట్టాన్ని అమలు చేయడంలో, గత ప్రభుత్వం, మరియు ప్రస్తుత ప్రభుత్వం విఫలమైందని చెప్పేసి, ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ చేస్తూ, తెలంగాణ రాష్ట్రంలో విద్యాహక్కు చట్టాన్ని పూర్తిస్థాయిలో నిర్వర్తించాలని లేనిపక్షంలో అన్ని జిల్లా కార్యాలయాలు ముట్టడి ,అదే విధంగా సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది.. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర నాయకులు డాక్టర్ అన్సారీ జిల్లా నాయకులు యం.డి. కుతుబొద్దిన్, అద్దంకి రవీందర్ , మహ్మద్ యూసుఫ్ , అంకిత్,ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు....

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,జూలై 08:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వలిగొండ మండలంలోని పలు గ్రామాలలో పర్యటించి ఎంజీఎన్ఆర్ ఈజీఎస్, ఎస్సీ సీఆర్ఆర్, ఎస్డీఎఫ్, డీఎంఎఫ్ 5కోట్ల 43లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్లు, స్కూల్ ప్రహరీ గోడ, అంగన్ వాడీ బిల్డింగ్లు, డ్రెయిన్లు పలు అభివృద్ధి పనులను ప్రారంబించి మరియు శంకుస్తాపన చేసారు.(1)టేకుల సోమారం గ్రామంలో 35లక్షల రూపాయలతో.(2)పహిల్వాన్ పుర్ గ్రామంలో 44.75 లక్షల రూపాయలతో.(3)రెడ్ల రేపాక గ్రామంలో 66.20లక్షల రూపాయలతో(4)సుంకిశాల గ్రామంలో 47.5లక్షల రూపాయలతో(5)పులిగిల్ల గ్రామంలో 1కోటి 17లక్షల రూపాయలతో (6)కంచనపల్లి 49.75 లక్షల రూపాయలతో (7)వెలివర్తి గ్రామంలో 75.50 లక్షల రూపాయలతో(8)కెర్చిపల్లి గ్రామంలో 24.75 లక్షల రూపాయలతో(9)మొగిలిపాక గ్రామంలో 39.75 లక్షల రూపాయలతో(10)తుర్కపల్లి గ్రామంలో 43.30 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులను ప్రారంబించి మరియు శంకుస్తాపనలు చేసారు.



# ఓటరు జాబితా తయారీలో బీఎల్ఓల పాత్ర కీలకం: ఆర్డీవో రమాదేవి






**తొలి అక్షరం/పాపన్నపేట జులై 08:** ఓటర్ జాబితా తయారీలో బూత్ లెవెల్ అధికారుల పాత్ర ఎంతో కీలకమని మెదక్ ఆర్డీఓ రమాదేవి అన్నారు. మంగళవారం రోజు ఆమె మండల కేంద్రమైన పాపన్నపేటలోని ఉన్నత పాఠశాలలో బీఎల్ఓలకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాపన్నపేట తహసిల్దార్ సతీష్‌తో కలిసి మాట్లాడారుఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఓటరు జాబితా తయారీలో బూత్ లెవెల్ అధికారుల పాత్ర కీలకం అని అన్నారు. కేటాయించిన పోలింగ్ స్టేషన్ పరిధిలోని అన్ని ఇళ్లను సర్వే చేసి ,కొత్త ఓటరులను నమోదు చేయాలని , ఓటరు జాబితాలో ఏమైనా తప్పులు ఉంటే సరి చేయాలని అన్నారు. అన్ని రకాల విషయాలను యాప్‌లో నమోదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ సతీష్ కుమార్ ,డిప్యూటీ తహశీల్దార్ చరణ్, ఆర్ఐ నాగరాజు , మాస్టర్ ట్రైనర్స్ సత్యనారాయణ రెడ్డి , వర ప్రసాద్ , అంజాగౌడ్ , నర్సింహులు , దేవి సింగ్ , పంచాయతీ ఈవో నయీమ్, సూపర్ వైజర్లు, కరణం కవిత, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# పడమటి గూడెంలో ద్విచక్ర వాహనంపై ఉపసభాపతి విస్తృత పర్యటన

**● పరామర్శలు అభివృద్ధి పనులు చూసుకుంటూ గ్రామం కలదిరిగిన రాంచందర్ నాయక్**





**తొలి అక్షరం/నరసింహుల పేట జులై 8:** మండలం పడమటీ గూడెం గ్రామంలోని ఇటీవల మరణించిన పలు కుటుంబాలను డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్ పరామర్శించారు. మంగళవారం గ్రామంలోని కార్యకర్తలతో కలిసి ద్విచక్ర వాహనాలతో ర్యాలీగా వెళుతూ ద్విచక్ర వాహనంపై కూర్చుని గ్రామం మొత్తం ఇప్పటికే చేసిన అభివృద్ధి పనులను గుర్తిస్తూ చేయబోయే అభివృద్ధి పనుల పైన హామీ ఇస్తూ గ్రామ కార్యకర్తలను ప్రజలను కలిసి వారు పడుతున్న ఇబ్బందులు తెలుసుకున్నారు. కరుడుగట్టిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పులి సోమయ్య గౌడ్ ఆరోగ్యం నిలకడ గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల అభివృద్ధి పనుల పైన ప్రత్యేకంగా దృశ్య సాధిస్తారని కార్యకర్తలకు హామీ ఇచ్చారు. బీసీ కాలనీకి అంతర్గత డ్రైనేజీ వేయడానికి సరిపోను నిధులు ఇస్తానని వారు పేర్కొన్నారు. గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దా అందుకు గ్రామంలో ప్రతి నిరుపేదకు ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చారు. మూడు విడతలుగా పేద ప్రజలందరికీ ఇల్లు ఇచ్చే బాధ్యత నాదేనని భరోసా కల్పించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతున్న వారికి నిబంధనల వారీగా కడితే ప్రతి సోమవారం డబ్బులు అకౌంట్ లో తమ చేస్తామని వారు తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికలలో కార్యకర్తలు సిద్ధం కావాలని గ్రామంలో ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పాలని శాంతియుతంగా ఉంటూ ఎన్నికలు నిర్వహించుకోవడంలో ముందుండాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పిఎసిఎస్ డైరెక్టర్ రజనీకాంత్ రెడ్డి రాజశేఖర్ అలవాల శ్రీనివాస్ తోట సురేష్ చిర్ర సతీష్ డోర్నకల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ యాదవ్ దసరా నాయక్ వెంకన్న గౌడ్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పలయ్య ప్రతాప్ రెడ్డి ఉపేందర్ సతీష్ రెడ్డి మహిపాల్ వెంకన్న కనకాచారి పాపిరెడ్డి విజయపాల్ రెడ్డి సోమిరెడ్డి లింగారెడ్డి మహబూబ్ బాషా కె రామకృష్ణ అనిల్ చెల్ల మధుకర్ రెడ్డి నాగరాజు సోమన్న రమేష్ మధు గౌడ్ రామన్న కమలాకర్ సందీప్ నవీన్ శ్యామ్ గౌడ్ మధు మల్లయ్య యాదవ్ లూకా అక్బర్ శ్రీను శ్రీనివాసరెడ్డి ప్రభాకర్ కొమురయ్య యాకయ్య అస్లాం షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మహా నాయకుడు

**● దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ యెడుగూరి సందింటి రాజశేఖరరెడ్డి**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 08:** తన సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మహా నాయకుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ యెడుగూరి సందింటి రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా సాహసోపేతంగా తీసుకున్న ఆరోగ్యశ్రీ, ఉచిత విద్య నిర్ణయం నేటికీ చిరస్థాయిగా నిలిచిన విషయం విదితమే.ఆరోగ్యశ్రీతో పేద మధ్యతరగతి కుటుంబాలకు పునర్జన్మనిచ్చారు. ఫీజు రియంబర్స్మెంట్తో విద్యార్థినీ విద్యార్థులను ఉన్న స్థానం నుంచి ఉన్నత స్థానంలో నిలిపిన మహోన్నతుడు, పేద కుటుంబాలకు చెందిన విఆర్ఏలను విఆర్వోలుగా చేసిన పెద్ద మనసు ఉన్న పెద్దన్నగాను, వివిధ సందర్భాల్లోను విద్య ప్రాముఖ్యతను పదేపదే తెలియచేస్తూ లక్షల ఉద్యోగాలను సమాజానికి అందించిన మరో అంబేద్కరుడు కడుపు నిండా తినండి కానీ పొట్ట పెరగకుండా చూడండి అని చమత్కారాలతో సచివాలయం ఉద్యోగులను కడుపుబ్బా నవ్వించే నవ్వుల మహారాజు హైదరాబాద్ కు మెట్రో రైలు, ఎయిర్పోర్ట్ సాంక్షన్ చేయించిన గొప్ప నాయకులు. డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజలు ఆరోగ్యంగా, విద్యావంతులుగా ఉంటే ఏది అవసరం ఉండదని ఆవైపు ఆలోచన చేసిన రాజశేఖర్ రెడ్డికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ప్రజలు,రెడ్డి సంఘం నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈరోజు డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి(తేదీ:08-07-2025)జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన రెడ్డి సంఘం జిల్లా నాయకులు నోముల రవిందర్ రెడ్డి.అనంతరం వారు మాట్లాడుతూ నాయకులు ప్రజలకు చేసే మంచి పనులు చిరస్థాయిగా ఉంటాయి అని నిరూపించారు మన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి కీర్తిశేషులు డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని అన్నారు.

# వీరారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రభుత్వ విప్






**తొలి అక్షరం/దంతాలపల్లి జులై 08:** మహబూబాబాద్ జిల్లా,దంతాలపల్లి మండల కేంద్రానికి చెందిన ఎల్లు చిన్న వీరారెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా, వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రభుత్వం విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వీరారెడ్డి సేవలను స్మరించుకుంటూ ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు.వీరారెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే రామచంద్రనాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, యువజన నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొని నివాళులు అర్పించారు.

# సోమయ్య పార్థివ దేహానికి నివాళులర్పించిన ప్రభుత్వ విప్



**తొలి అక్షరం/దంతాలపల్లి జులై 08:** దంతాలపల్లి మండలం బొడ్లాడ గ్రామానికి చెందిన బొడ్డుపల్లి వెంకన్న తండ్రి బొడ్డుపల్లి సోమయ్య పార్థివ దేహానికి ప్రభుత్వ విప్,డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ నివాళులు అర్పించారు. స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు,గ్రామ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వర్గీయ వైయస్సార్ జయంతి వేడుకలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 08:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని కాంగ్రెసు పార్టీ కార్యాలయం ముందు మంగళవారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాల సెంటర్ నూతన చైర్మన్గా మల్లం కృష్ణయ్య

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 08:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వెలువర్తి గ్రామంలో పాల సెంటర్ నూతన చైర్మన్ మల్లం కృష్ణయ్య ఎన్నికైన సందర్భంగా భువనగిరి తాజామాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి సన్మానించారు. వీరివెంటా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# సైబర్ నేరాలపై అవగాహన అవసరం



**తొలి అక్షరం/పాపన్నపేట జులై 08:** ప్రజలు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం పాపన్నపేటలో ఆయన మాట్లాడుతూ...ప్రజలు తన ఫోన్లకు వచ్చే మోసపూరిత లింకులు తెరవద్దన్నారు. అపరిచిత వ్యక్తులకు ఫోన్లో వ్యక్తిగత సమాచారం, బ్యాంకు ఖాతాల వివరాలు ఎట్టి పరిస్థితుల్లో తెలుపవద్దని సూచించారు. మోసపూరిత ఏపీకే ఫైళ్లు, లింకులు ఓపెన్ చేస్తే సమాచారం అంతా సైబర్ నేరగాళ్ల చేతికి వెళ్తుందని వాటిని ఎట్టి పరిస్థితుల్లో ఓపెన్ చేయవద్దన్నారు. అత్యాశకు పోయి మోసపూరిత వెబ్ సైట్ లలో పెట్టుబడులు లాంటివి చేయవద్దని పేర్కొన్నారు.సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 హెల్ప్ లైన్ నెంబరుకు ఫిర్యాదు చేయాలన్నారు. విద్యార్థులు తమ కుటుంబీకులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలన్నారు. పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వయోదికుల సదస్సుకు హాజరు కావాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ఆహ్వాన పత్రికను అందచేత



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 08:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యని మంగళవారం రోజున వారి స్వగృహంలో కలిసి వయోదికుల సదస్సుకు హాజరు కావాలని ఆహ్వానపత్రం అందచేస్తున్న వయోదికుల సంఘం జిల్లా అధ్యక్షులు ప్రతికంఠం పూర్ణచందర్ రాజులు అందచేసినారు.

# రైతులకు చట్టాలపైన రైతు సమస్యలపైన ఉచిత న్యాయ సలహాలు

**- ప్యారా లీగల్ వాలంటీర్ కానుగంటి శ్రీశైలం**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 08:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని వ్యవసాయ న్యాయ సహాయ కేంద్రం రైతువేదిక నందు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఫోటోలు దిగడానికి మరియు పత్తిపంట సాగు ధ్రువీకరణ సాగు గురించి వచ్చిన రైతులకు చట్టాలపైన రైతు సమస్యలపైన ఉచిత న్యాయ సలహాలు సూచనలు ఇస్తున్న ప్యారా లీగల్ వాలంటర్ కానగంటి శ్రీశైలం.మండల వ్యవసాయ అధికారి ఓ వెంకన్న, ఆయాగ్రామాల రైతులు పాల్గొన్నారు.

## మాసాయిపేటలో ఎంఆర్పిఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 08:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మాసాయిపేట గ్రామంలో ఎంఆర్పిఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. అలాగే మాదిగల ఆరాధ్య దైవం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 60వ జన్మదిన వేడుకలు మాసాపేటలో కేక్ కట్చేసి ఘనంగా జరుపుకోవడం జరిగింది.



# కార్మికుల హక్కులను హరించే 4లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు డిమాండ్
- రేపు జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి
- జీవో నెంబర్ 282ను రద్దు చేయాలి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,జూలై 08:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో మంగళవారం రోజున సిపిఐ ముఖ్య నాయకులతోని సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల హక్కులను హరించే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకోవచ్చిన 4 లేబర్ కోడ్లను వెంటనే ఉపసంహరించుకోవాలని ఉప్పల ముత్యాలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ముఖ్య నాయకుల సమావేశంలో ముత్యాలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 8 గంటల పని దినాన్ని 10 గంటలకు మారుస్తూ జీవో నెంబర్ 282ను తీసుకువచ్చి కార్మికులను బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తుందని వాటిని కార్మికులు ఐక్యంగా పోరాడి తిప్పి కొట్టాలని అయన పిలుపునిచ్చారు. కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని, కనీస వేతనం 26 వేలు మరియు కనీస పెన్షన్ నెలకు రూ 5 వేలు ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని, ప్రభుత్వ రంగ సంస్థల్లో 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఉపసంహరించుకోవాలి, స్కీమ్ వర్కర్ లను క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రత కల్పించాలనీ, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, ట్రాన్స్ పోర్ట్ రంగ కార్మికులైన లారీ, ఆటో, మరియు హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, 2019 మోటార్ వాహనాల చట్టాన్ని రద్దు చేయాలని, భారీగా పెంచిన ఇన్సూరెన్స్ చార్జిలను తగ్గించాలని, పోలీస్ మరియు ఆర్ టి ఏ అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. రేపు 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్ , జక్క దయాకర్ రెడ్డి , సుల్తాన్ పురుషోత్తం , యాస బుచ్చి రెడ్డి, జల్ది రాములు, కసరబోయిన సత్తయ్య, బొబ్బల లాల్ రెడ్డి, మజ్జిగ నర్సయ్య,గుర్రం రాజమణి, అంబోజు రాములు, ఎండీ నయీమ్, యాస నర్సిరెడ్డి, పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో తెలంగాణ ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వాలి

- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దామరోజు వీరాచారి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 08:** హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో తెలంగాణ ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వాలి! కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో భాగంగా ఒకటైన తెలంగాణ ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇస్తామన్నారు కాబట్టి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో అసలైన ఉద్యమకారులకు అవకాశం ఇచ్చి మాట నిలబెట్టుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి విగ్జప్తి .పలు పత్రికా ప్రకటనలలో వారే స్వయంగా మొదటి ప్రాధాన్యత ఉద్యమ కారులకు ఉంటుంది అని అన్నారు.ఈ ఉపఎన్నికల్లో అవకాశం ఇస్తే మాటను నిలబేట్టుకున్నవారవుతారు అని ప్రభుత్వానికి విగ్జప్తి చేస్తున్నాను అని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దామరోజు వీరా చారి.

# కొలనుపాక శ్రీ సోమేశ్వర స్వామి ఆలయాన్ని ప్రసాద్ పథకంలో చేర్చాలి

- భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అభ్యర్థనకు కేంద్ర ప్రభుత్వం స్పందన



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 08:** యాదాద్రి-భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో విరాజిల్లుతున్న శ్రీ సోమేశ్వర స్వామి ఆలయాన్ని ప్రసాద్ 2.0 పథకంలో చేర్చాలని, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి చేసిన విజ్ఞప్తికి కేంద్ర పర్యాటక శాఖ నుంచి సానుకూల స్పందన లభించింది. చాళుక్యుల కాలం నాటిది కావడంతో ప్రాచీన శిల్పకళా సంపదను కలిగి ఉన్న ఈ ఆలయం, కాకతీయుల కాలంలో మరింత విస్తరించి, ప్రస్తుతం లక్షలాది భక్తులను ఆకర్షిస్తోంది. ముఖ్యంగా శివరాత్రి సందర్భంగా దేశం నలుమూలల నుంచి భక్తులు తరలివస్తున్నారు. పక్కనే ఉన్న 2000 సంవత్సరాల జైన మందిరంతో ఈ ప్రదేశం బహుళ మతాలకు సంబంధించిన యాత్రా క్షేత్రంగా అభివృద్ధి చెందుతోంది. జాతీయ రహదారి 163కు సమీపంలో ఉండటంతో, ఈ ఆలయాన్ని ప్రసాద్ పథకంలో చేర్చడం వల్ల పర్యాటక, వసతులు, శిల్పాల పరిరక్షణ, సౌందర్యీకరణ, డిజిటల్ మ్యూజియం అభివృద్ధి వంటి అంశాలకు నిధులు లభించనున్నాయి.ఈ నేపథ్యంలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ , ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి ప్రతిపాదనను ఆమోదిస్తూ సంబంధిత శాఖలకు నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్టు తెలియజేశారు.ఈ దశలో భువనగిరి లోక్‌సభ నియోజకవర్గానికి చెందిన ప్రజలకు ఇది గర్వకారణం. ఆలయం అభివృద్ధి ద్వారా ఈ ప్రాంత పర్యాటక, ఆర్థిక రంగాలు మరింత మెరుగవుతాయని భువనగిరి పార్లమెంటు ప్రాంత ప్రజలు నమ్ముతున్నారు అని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.

# ఈనెల 10న గురు పౌర్ణమి



**తొలి అక్షరం/పాపన్నపేట జూలై 08:** మండల కేంద్రమైన పాపన్నపేటలో 10-07-2025 నాడు పాపన్నపేట గ్రామం లో వున్న సాయిబాబా దేవాలయం లో బాబాగారికి 108 లీటర్ల ఆవుపాలతో అభిషేకం పట్టు వస్త్రాలు అలంకరణ, శ్రీ రామ సహిత, సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించబడును. మధ్యాహ్నం హరతి, అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించబడును. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయగలరని ఆలయ పూజారి విశ్వనాథ శర్మ ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు


# భువనగిరిలో నేడే వయోదికుల సదస్సు

- వయోదికుల సంఘం జిల్లా అధ్యక్షులు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 08:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో వయోదికులపై వేదింపులు నివారణ సంరక్షణ గురించి సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు తెలిపారు. ఈ సదస్సుకు ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. మరియు భువనగిరి శాసన సభ్యులు కుంభం అనీల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్, భువనగిరి చౌటుప్పల్ ఆర్డీవోలు మున్సిపల్ కమిషనర్, డిసిపి తదితర అధికారులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశమునకు భువనగిరి జిల్లా అన్ని మండలాల నుండి సీనియర్ సిటిజన్ ప్రతినిధులు హాజరవుతారు. వయోవృద్ధులపై వేధింపులు నివారణ సంరక్షణ అనే అంశంపై జిల్లాలోని కాలేజీలలో పాఠశాలల్లో ఉపన్యాస పోటీలు వ్యాసరచన పోటీలు నిర్వహించి అందులో విజేతలైన వారికి బహుమతులు అందజేయడం జరుగుతుంది అని అన్నారు. ప్రభుత్వపరంగా ఉన్న చట్టాలను ప్రజలకు వివరించి వయోవృద్ధులపై జరుగుతున్న వేధింపులను ఆపాలని వారి సంరక్షణ బాధ్యత అటు ప్రభుత్వం వారి పిల్లలు తీసుకోవాలని ప్రధాన ఉద్దేశంతో ఈ సంఘం పనిచేస్తుంది.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం)మండల ప్రధాన కార్యదర్శి జెట్ట యాదగిరి, సుల్తాన్ పురుషోత్తం,కౌకుంట్ల మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన ప్రభుత్వ విప్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 08:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా హైదరాబాద్ లోని బంజారాహిల్స్ మినిస్టర్ క్వార్టర్స్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు. అభివృద్ధి సంక్షేమం రెండింటిని సమన్వయ పరుచుకుంటూ పరిపాలన సాగించి ప్రభుత్వమంటే ఇలా ఉండాలి అనేలా చేసిన ఆ మహానేత మహనీయుని ఆశయాలు సాధించాలని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 08:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం కేంద్రంలో ఎమ్మార్పియస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడులకను, ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 60వ జన్మదినాన్ని కేకు కట్ చేసి ఘనంగా జరుపుకోవడం జరిగింది. మిఠాయిలు పంపిణీ చేయడమైంది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో జులై 07, 1994న ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామంలో ఏర్పడి దేశ వ్యాప్తంగా విస్తరించి 31 ఏళ్లు పూర్తి చేసుకుందన్నారు. అంతే కాకుండ, ఒక్కప్పుడు కులం పేరు చెప్పుకోవడానికి సిగ్గు పడే దళిత, గిరిజన, బహుజన జాతులు తమ తమ కులాన్ని పేరు చివరన పెట్టుకొని ఆత్మగౌరవంగా చెప్పుకొనే స్థాయికి తీసుకువచ్చిన ఘనత మంద కృష్ణ మాదిగదే అని అన్నారు.ఎమ్మార్పీఎస్ ఒక్క కుల సంఘమై ఏర్పడి ఎన్నో రాజీలేనిపోరాటాలు చేసి ఏ రాష్ట్రంలో లేని పథకాలను సాధించి పెట్టింది. ఆరోగ్యశ్రీ పథకం, వికలాంగుల పెన్షన్లు, వృద్ధులు, వితంతుల పెన్షన్లు,ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ చట్టాన్ని పరిరక్షించడం,ఎస్సీ, ఎస్టీల ఉద్యోగ రంగాలలో ప్రమోషన్ ఇవన్నీ ఎమ్మార్పీఎస్ ఉద్యమ పోరాటం వల్లనే అమలవుతున్నయని అన్నారు. మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఏప్రిల్ 14, 2025న రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం వల్లనే ఎస్సీ వర్గీకరణ అమలు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలోఎమ్మార్పియస్ జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ మాదిగ,కో ఇంచార్జీ దుప్పల్లి అనిల్ మాదిగ,ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, ఎమ్మార్పియస్ జాతీయ నాయకులు కందుల శంకర్ మాదిగ, మాజీ ఎంపిపి గంధమల్ల అశోక్ మాదిగ, సీనియర్ నాయకులు మోత్కూరి ఐలయ్య మాదిగ,మార్కెట్ డైరెక్టర్ చిలుకు కిష్టయ్య మాదిగ,ఎం ఈ ఎఫ్ నాయకులు చిలుకు స్వామి మాదిగ,మండల కన్వీనర్ తుడుం గణేష్ మాదిగ,సీనియర్ నాయకులు తిప్పారపు మల్లేష్ మాదిగ,కందుల స్వామి మాదిగ, పర్రె రమేష్ మాదిగ, కోనాపురం నాగరాజు మాదిగ,భువనగిరి లక్ష్మణ్ మాదిగ, కంతి మహేందర్ మాదిగ, పుట్టల కిష్టయ్య మాదిగ పాల్గొన్నారు.

# ఆత్మకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాస రచన పోటీలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 08:** వయోదికులపై వేదింపులు నివారణ సంరక్షణ అనే అంశం పై సీనియర్ సిటిజన్స్ పిలుపు మేరకు మంగళవారం రోజు ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాస రచన పోటిలు నిర్వహించినారు. ఇందులో విజేతలైన వారికి జిల్లా కేంద్రంలో కలెక్టర్ చేతులమీదుగా బహుమతులు ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ కొత్త మహాదేవ రెడ్డి, సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు, పాఠశాల ఉపాధ్యాయులు మజ్జిగ లక్మణ్, అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలు బిఆర్ఎస్ పార్టీదే విజయం

- పంట పంటకు కేసీఆర్ రైతుబంధు వేస్తే కాంగ్రెస్ ఎన్నికలప్పుడే రైతు భరోసా ఇస్తున్నది
- బిఆర్ఎస్ పార్టీలో చేరికలు
- మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్





**తొలి అక్షరం/నర్సింహులపేట జూలై 8 :** బీఆర్ఎస్ కార్యకర్తలే రెడ్యా నాయక్ పవర్ అని మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ అన్నారు. మంగళవారం శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో నరసింహుల పేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ మండల విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాజీ ఎమ్మెల్యే విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు రైతులకు పంట పంటకు రైతుబంధు వేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల అప్పుడు మాత్రమే రైతు భరోసా ఇస్తుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీలు ఎక్కడ పోయాయని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు 200 కోట్లతో రోడ్లు తీసుకువస్తే ఇప్పుడు పనులు చేస్తూ నేనే అభివృద్ధి పనులు చేస్తున్నానని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో పలు మండలాలలో చెరువులు కుంటలు తెగిపోతే మరమ్మతు చేపించిన పాపానలేదని అన్నారు డోర్నకల్ నియోజకవర్గంలో కొన్ని వేల కోట్ల అభివృద్ధి పనులు తెచ్చిన ఘనత ఒక బిఆర్ఎస్ పార్టీ అని మాజీ ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 18 నెలలైనా ఇంకా వరుకు ఎక్కడ కూడా అభివృద్ధి చేయలేదని ఆయన అన్నారు ప్రజలకు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కారు కళ్యాణ లక్ష్మి తులం బంగారం. వికలాంగులు వృద్ధులకు పెన్షన్. పెంచి 4000, 8000 ఇస్తామని చెప్పి ఇంతవరకు ప్రజలను మబ్బ పెడుతూ కాల కాలయాపన చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. మండల అధ్యక్షులు మైదం దేవేందర్. మాజీ వైస్ ఎంపీపీ దేవేందర్ నాయక్. గ్రామ పార్టీ అధ్యక్షులు పటేల్ రామ్ అన్న సత్తిరెడ్డి. మాజీ దేవస్థానం చైర్మన్ బొల్లం రమేష్ బాబు. నరసింహారెడ్డి. గ్రామ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి. వీరస్వామి. మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు గ్రామ పార్టీ అధ్యక్షులు వివిధ గ్రామాల నుంచి వచ్చిన కార్యకర్తలు తోపాటు పాల్గొన్నారు

## ఘనంగా డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



**తొలి అక్షరం/ కాజీపేట జూలై 8:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు కాజీపేట మండలం కడిపికొండ లో మంగళవారం కడిపికొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి రమేష్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కట్కూరి రమేష్ మాట్లాడుతూ సంక్షేమం అంటేనే మొదట గుర్తుకు వచ్చేది వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఆరోగ్యశ్రీ తో పాటు పేదరిక నిర్మూలనకు కృషిచేసి ప్రజల హృదయాలలో చిరస్మరణీయుడుగా వైయస్ నిలిచిపోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నర్మెట్ట వెంకటరమణ గౌడ్, 45వ డివిజన్ అధ్యక్షులు సట్ల సదానందం గౌడ్, మాజీ పిఏసి ఎస్ వైస్ చైర్మన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ బస్కె శ్రీలేఖ కృష్ణ, హరీష్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కట్కూరి రేవంత్, అబ్దుల్ సమ్మద్, బస్కె రవి, బస్కె ప్రణయ్, నాగపూరి రాజయ్య గౌడ్, నర్మెట్ట సుధాకర్ గౌడ్, బత్తిని విజ్జగిరి గౌడ్, కోటేశ్వర్, పైడిపాల శ్రీనివాస్,ల్యాదేళ్ల కుమార్, నర్మెట్ట వేణుగోపాల్ గౌడ్, బుర్ర మధు గౌడ్,డాక్టర్ శ్రీనివాస్, బుర్ర ప్రభాకర్ గౌడ్, బైరి స్వామి గౌడ్పాల్గొన్నారు.

# యూరియాను తక్కువ మొతాదులో వాడండి

- అధిక దిగుబడి సాధించండి
- అసలు యూరియాలో ఏముంది? ఎలా పనిచేస్తుంది
- సూచనలు సలహాలు ఇస్తున్న అగ్రికల్చర్ ఆఫీసర్ స్వామినాధు





**పెద్దవంగర జులై 8(తొలి అక్షరం):** మండలం లోని రైతులకు అగ్రికల్చర్ ఎ ఓ స్వామి నాథ్ రైతులకు సూచనలు సలహాలు చేస్తూ మాట్లాడుతూ యూరియా..46 % నత్రజని కలిగిన అత్యంత శక్తివంతమైన ఎరువు, తెల్లని గుళికలు రూపంలో ఉన్న ఈ ఎరువు ఉన్న ఈ ఎరువు వెదజల్లుతకు అనుకూలంగా ఉంటుంది. తేలికగా నీటిలో కరిగి మొక్కకు అందుబాటులోకి మారుతుంది. **విచక్షణ రహితంగా యూరియా వాడితే ఏమవుతుంది?** యూరియా తేలికగా నీటిలో కరుగుతుంది, గాలిలొ కలిసిపోతుంది కనుక గాలి , నీరు, కాలుష్యం.. చివరకు తల్లిపాలు కాలుష్యం! దాన్యపూ పైర్లు విపరీతంగా పెరిగి పడిపోవడం, పూత ఆలస్యంగా వచ్చి పంట కాలం పెరగడటం, తాలు గింజలు ఏర్పడటం జరుగుతుంది బెల్లం దగ్గరకు చీమలు చేరినట్లు అదికంగా యూరియా వాడిన పంట చేల దగ్గరికి చీడపీడలు సులభంగా చేరుతాయి! ఆర్థిక పెట్టుబడులు పెరగడం దిగుబడి తగ్గిపోవడం**మరి యూరియా తో ఎలా లాభం పొందాలి?** పైరుకు నత్రజని అవసరం మొదటి నుండి చివరి వరకు ఉంటుంది కాబటి 3 - 4 దఫాలుగా యూరియా వేయాలి.యూరియా వేసేటప్పుడు తేమ ఉండేల చూడాలి.వరి నాట్లు వేసేపూడు, పిలక దశలో చిరుపొట్ట దశలో వేయాలి. అంతే కాదు నీరు తీసివేసి, బురద పదును మీద చల్లి 24 - 48 గంటల తర్వాత నీరు పెట్టాలి.యూరియా వేపపిండి కలిపి వేసుకుంటే నత్రజని సామర్ధ్యం పెరుగుతుంది.అంతేకాదు చీడపీడలను అరికడుతుంది 50 కిలోల యూరియాను 5 కిలోల వేపపిండి కలపాలి.భూమిలో తగిన తేమ లేనప్పుడు, ఎరువును వేసిన తరువాత నీరు పెట్టడానికి వసతి లేనప్పుడు, సమస్యాత్మక భూములలో నత్రజని అందించడానికి సాధారణంగా అన్ని పంటల మీద , పండ్ల తోటల మీద 2- 3 శాతం యూరియా ద్రావణాన్ని పిచికారి చేయాలి.మెట్ట పేర్లలో యూరియా వెదజల్లుట కానీ ప్రక్క గుంతలో వేసి మట్టి కప్పడం వలన యూరియా వృధాని అరికట్టవచ్చును. ఎక్కువ మోతాదులో వేసే యూరియా....ఆకర్షిస్తుంది చీడపీడలనుఅధికం చేస్తుంది పెట్టుబడులనుఅవసరం మేర యూరియాను వాడండి.అధిక దిగుబడి సాధించండి మండల వ్యవసాయ అధికారిపెద్దవంగర,స్వామి నాయక్ ప్రకటనలో తెలియచేసినారు

## బిపి శుగర్ పరిక్షలు నిర్వహించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 08:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామ పంచాయతీ సమీపంలో మంగళవారం రోజున ఆత్మకూరు(ఎం)పిహెచ్సీ నుంచి గ్రామంలో క్యాంపు ఏర్పాటు చేసి గ్రామస్తులకు బిపి శుగర్ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మాత్రలు అందచేసినారు. ఈసందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శికి పరీక్షలు నిర్వహించగా బిపి ఉన్నదని తెలిపారు.ఈ క్యాంపులో పాల్గొన్న వారికి తగు సలహాలు సూచనలు చేశారు.గ్రామ పంచాయతీ కార్యదర్శి చిప్పలపల్లి జనరంజన్, ఏఎన్ఎంలు జయలక్ష్మి, పర్కాల మమత, ఆశా కార్యకర్త రాచమళ్ల రజిత, ఏఫ్ఏ రవిందర్ రెడ్డి, వీబీకే సరిత, పరీక్షలు నిర్వహించుకున్న కౌకుంట్ల రాంరెడ్డి, కోస్న చెన్నమ్మ, మల్లయ్య, బుచ్చయ్య, తోటకూరి రామయ్య,కోల అండమ్మ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో గులాబీ జెండా ఎగురేస్తాం



- కాంగ్రెస్ పార్టీ అన్యాయాలే.. బిఆర్ఎస్ పార్టీ ప్రచారహస్తాలు..
- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఈదురు ఐలయ్య



**పెద్దవంగర జులై 8(తొలి అక్షరం):** మండలం లోని బావోజీ తండా ఎంపీటీసీ పరిధిలో జరిగిన బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం లొ ఈదురు ఐలయ్య మాట్లాడుతూ త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త శక్తివంతన లేకుండా అత్యధిక స్థానాల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా సమిష్టిగా పనిచేసి ఎన్నికల్లో విజయం సాధించి అధికార కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం ఏర్పడ్డ 19 నెలల కాలంలోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని సంక్షేమ పథకాలు అందించకుండా పాలన గాడి తప్పిందని అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ మేనిఫెస్టోలో లేకున్నా రైతులకు పెట్టుబడి సాయం కింద రైతుబంధువేసి రైతును ఆదుకున్న ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని అన్నారు. పంటకు పంటకు మధ్యలో రెండు పంటలకు సకాలంలో పెట్టుబడి సాయం ఎకరాకు రూ.5000 అందించిన రైతు ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో లబ్ధి పొందడానికి రైతు భరోసా ఎకరాకు రూ.15000 ఇస్తానని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక.. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్లమెంట్ ఎన్నికలకు ముందు అరకొరగా ఎకరాకు రూ. 5000 ఇచ్చి చేతులు దులుపుకుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఖరీఫ్, రబీ కాలానికి రైతు భరోసా ఎగ్గొట్టి రూ.7500 నుండి రూ. 6000 కుదించిందని అన్నారు.మళ్లీ స్థానిక సంస్థలు రాగానే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల స్టంట్ స్టార్ట్ చేసిందని ఎన్నికల దురుద్దేశంతోనే రైతు భరోసా వేస్తున్నారని రైతులు, ప్రజలు గమనించాలని కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పంట.. పంటకు, నాట్ల.. నాట్లకు మధ్య రైతుబంధువేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్లకు.. ఓట్లకు మధ్య రైతు భరోసా చేయడం వాళ్లకే చెందుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలలో ఏ ఒక్కటి అమలు చేయక పోవడంతో చేసిన వాటిని అసంతృప్తిగా చేస్తుందని అన్నారు. అధికార పార్టీ నాయకులను గ్రామాల్లో ప్రజలు రైతులు తిరగనిచ్చే పరిస్థితులు లేకనే ఎన్నికల్లో పోవడం కోసం గత్యంతరం లేకనే రైతు భరోసా డ్రామా, రాజీవ్ యువ వికాసం డ్రామా, ఇందిరమ్మ ఇండ్ల డ్రామాలు ముందు వేసుకుని ఆడుతున్నారని అన్నారుపంట రుణాలు ఎత్తుకున్న రైతులకు రెండు లక్షల పైన డబ్బులు ఎత్తుకున్న వారితో తిరిగి డబ్బులు కట్టించుకుని ముఖం చాటేశారని రైతుల ఉసురు తాకుతుందని అన్నారు. గ్రామాల్లో తిరిగే అధికార పార్టీ నాయకులను కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఏం అయ్యాయని బేషరతుగా నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను గులాబీ కార్యకర్తలు గడపగడపకు తిరుగుతూ ప్రజలకు వివరించి చైతన్యపరిచి త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పెద్దవంగర మండలలోని జడ్పీటీసీ ఎంపీటీసీ సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీరాం.సంజయ్.మండల బిఆర్ఎస్ నాయకులు శ్రీరాం.సుధీర్. గ్రామ పార్టీ అధ్యక్షులు కొల్లూరి రమేష్. బానోతు శ్రీను. గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు మోగులగని హరీష్.మండల యూత్ ప్రధానకార్యదర్శి కూతురు అనుదీప్. మాజీ గౌడ సంఘం అధ్యక్షుడు కొయ్యాడి యాకయ్య. మాజీ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పిట్టల వెంకటేశ్వర్లు.యాదవ సంఘం మాజీ అధ్యక్షుడు వల్లపు రమేష్. మండల ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు బానోతు హాట్య నాయక్.మాజీ వార్డ్ సభ్యులు రాపోలు సుదర్శన్. ఆవుల కొంరెల్లి.కొయ్యాడి వీరయ్య. ఈదురు వెంకన్న. ఈదురు వెంకటయ్య.ముస్లిం సంఘం అధ్యక్షుడు యండి ఇమామ్.యండి ముజిబొద్దీన్.మాజీ తూర్పు చెరువు అధ్యక్షుడు గజ్జి శివయ్య. ఉపాధ్యక్షుడు దేశెట్టి నారాయణ.తాపీ మేస్త్రి సంఘం నాయకులు ఈదురు మల్లేష్.సోషల్ మీడియా అధ్యక్షుడు బానోతు కిషన్.మందాపూరి హరికృష్ణ. నాగయ్య.నరేష్ .వంశి. సాయికృష్ణ మాజీ విద్య కమిటీ చైర్మన్ జ్యోతి యాకయ్య.శ్రీశైలం మేర సంఘం నాయకులు వెంకన్న. సోమనరసయ్య.శంకర్ అరుణ్ కుమార్.నవీన్ ఆటో యునియన్ నాయకులు మహేందర్. గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సోమయ్య. దేవేందర్.సోమేశ్వర్.యాకయ్య కృష్ణమూర్తి.వెంకన్న.రాజు.శంకరయ్య యూత్ నాయకులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీవిద్య పాఠశాల విద్యార్థి నవోదయకు ఎంపిక

**- అన్న బాటలోనే తమ్ముడు...**

**తొలి అక్షరం/పాపన్నపేట జూలై 08:** మండల కేంద్రమైన పాపన్నపేటలోని శ్రీవిద్య పాఠశాల విద్యార్థి మధునాల వర్షిత్ నవోదయ ఎంట్రన్స్ పరీక్షలో ర్యాంకు సాధించి సెకండ్ లిస్టులో నవోదయపాఠశాలలో ఆరవ తరగతికి ఎంపికయ్యాడు. మండల పరిధిలోని కుర్తివాడ గ్రామానికి చెందిన మధునాల లింగం కవిత దంపతుల కుమారుడు వర్షిత్ నర్సరీ నుండి ఐదవ తరగతి వరకు స్థానిక శ్రీవిద్య పాఠశాలలో చదువుకున్నాడు. గతంలో వీరి పెద్ద కుమారుడు శశాంక్ నవోదయ పరీక్షలకు ర్యాంకు సాధించి సీటు సంపాదించాడు. ఇద్దరు కూడా శ్రీ విద్య పాఠశాల విద్యార్థులే. అన్న బాటలోనే తమ్ముడు అన్నట్లుగా సీట్లు సాధించారు. వీరి ఎంపికకు కృషిచేసిన పాఠశాల ఉపాధ్యాయులకు, శ్రీవిద్య పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ కరెస్పాండెంట్ నిట్టలాక్షప్ప, సుమన్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఒకే కుటుంబం నుండి రెండు సంవత్సరాల కాల వ్యవధిలో నవోదయ సీట్ సాధించడంతో కుర్తివాడ గ్రామస్తులతో పాటు పాఠశాల యజమాన్యం హర్షం వ్యక్తం చేశారు.



## గుజ్జ బాల్ రాజుని పరామర్శించిన రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పసన్ బండ్రు శోభారాణి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 08:** యాదాద్రి భువనగిరి జిల్లా పెద్ద కందుకూరు ప్రీమియర్ ఎక్స్ప్లోజివ్ కంపెనీలోని పిఆర్డీసి సెక్షన్ 2 లో ప్రమాదానికి గురైన తాళ్లగూడెంకి చెందిన కార్మికుడు గుజ్జ బాల్ రాజుని సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో పరామర్శించిన రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం



**తొలి అక్షరం/రామన్నపేట జులై 8:** మండల పరిధిలోనీ లక్మాపురం గ్రామ 33/11 కె.వి సబ్ స్టేషన్ లో అదనపు 33 కె.విఫీడర్ ఏర్పాటు కోసం తేదీ 09.07.2025 బుధవారం మధ్యాహ్నం 1గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు లక్మాపురం సబ్ స్టేషన్ పరిధిలోగల అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది కావున వినియోగదారులు సహకరించగలరని రామన్నపేట విద్యుత్ శాఖ ఏఈ ఎం. కోటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా సీత్లా పండుగ





**తొలి అక్షరం/డోర్నకల్ జూలై 08:** డోర్నకల్ నియోజకవర్గ, కురవి మండలం పెద్దతండాలో జరిగిన సీత్లాపండుగలో పాల్గొన్న మాజీమంత్రి సత్యవతిరాథోడ్ మాట్లాడుతూ.ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగ సీత్లాపండుగ అని,గిరిజనులు ప్రతి ఏటాలి నిర్వహించే సీత్లా పండుగను పెద్దతండా గ్రామ ప్రజలు వైభవంగా జరుపుకున్నారని గిరిజన పెద్దలు భక్తి శ్రద్ధలతో సీత్లా పండుగను నిర్వహించారని మహిళలు గ్రామ సమీపంలో ఉన్న అమ్మవారి దేవాలయంలో పూజలు నిర్వహించడమే కాకుండా వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలంటూ అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నాం అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, సత్యవతి రాథోడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తండాలోని ప్రధాన చౌరస్తా లో నృత్యాలు, ఆటపాటలతో గిరిజనులు ఆనందంగా గడిపారు, కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గిరిజనులు పాల్గొన్నారు.

## డిఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మధ్యాహ్నం భోజనం తనిఖీ

**తొలి అక్షరం/నర్సింహులపేట జులై 8:** బొమ్మలైన మండల కేంద్రంలోనీ ఆదర్శ పాఠశాలలో డిఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తనిఖీ చేసి పాఠశాలలో ఉన్నటువంటి సమస్య తెలుసుకోవడం జరిగింది.. దానిలో భాగంగా ఆదర్శ పాఠశాలలో వంట గది అనేది లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారు..అలాగే వాటర్ ప్లాంట్ రిపేర్ లో ఉన్నది.ఈ సమస్యలను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని డిఎస్ఎఫ్ఐ తరుపున డిమాండ్ చేస్తున్నాము.కార్యక్రమంలో డిఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ఎర్ర దిలీప్ కుమార్ తో పాటు మంద సాయి క్రిష్ణ, బంటు లేవి జోయెల్ చరణ్, దాసరోజు శివసాయి, సుంకరి విష్ణు, కుంట వేణు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల స్కీమ్‌లో స్కాంను నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా...

- **కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి**



**తొలి అక్షరం/రామన్నపేట జులై 8:** రామన్నపేట మండలంలో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల స్కీమ్ లో కాంగ్రెస్ నాయకులు చేతివాటం ప్రదర్శించారని నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకటరాజి రెడ్డి సవాల్ విసిరారు. మంగళవారం నాడు స్థానిక రహదారి బంగ్లాలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎమ్మెల్యే వేముల వీరేశం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులు నియోజకవర్గంలో, మండలంలో ఎలాంటి అభివృద్ధి జరగడం లేదని మతిభ్రమించి ఆరోపణలు చేస్తున్నారని మీరు వస్తే 18 నెలల నుండి జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు కళ్లకు కట్టినట్టు చూపిస్తామని తెలిపారు. మండలంలో 684 ఇండ్లు మంజూరయ్యాయని రేపు కొన్ని గ్రామాలలో ఎమ్మెల్యే వేముల వీరేశం కొబ్బరికాయ కొట్టి ప్రారంభిస్తారని తెలిపారు. ఉత్తటూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు స్లాబ్ దశలో ఉన్నాయని రామన్నపేటలో 8 ఇండ్లు నిర్మాణానికి తుది దశలో ఉన్నాయని తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం కలిసి రామన్నపేటలో నిరుపేద ఇంట్లో సన్న బియ్యంతో అన్నం తిని వారికి ఇల్లు మంజూరు చేశారని ఆ ఇల్లు నిర్మాణ దశలో ఉన్నదని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు పేదలలో నిరుపేదలకు మొదటి దశలో మంజూరయ్యాయని రెండవ దశలో మిగతా వారికి మంజూరు అవుతాయని ఎవరు అధైర్యపడవద్దని తెలిపారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన దాఖలాలు లేవని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలను దృష్టిలో పెట్టుకొని రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నారని తుంగతుర్తి నియోజకవర్గం నుండి పైలట్ ప్రాజెక్టుగా కొత్త రేషన్ కార్డులు త్వరలోనే అందజేస్తారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తొమ్మిది రోజులలో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, సన్నబియ్యం,రైతు రుణమాఫీ, 200 యూనిట్ కరెంటు ఉచితం, 500 గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిందని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు ప్రజల నుంచి వచ్చే ఆదరణ చూసి తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో మండలంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులకు ప్రజలే తగిన బుద్ధి చెప్పి ఇంటికి పంపిస్తారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ మాయ మాటలు ప్రజలు నమ్మరని అన్నారు. ఇకనైనా బీఆర్ఎస్ నాయకులు వాస్తవాలు మాట్లాడాలని లేకుంటే ప్రజలలో ఆదరణ కోల్పోయి కనుమరుగైతారని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాల్లో ప్రజలు ఆనందంగా ఉన్నారని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులదే గెలుపు అని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, సీనియర్ నాయకులు జినుకల ప్రభాకర్, బత్తుల కృష్ణ, గురుజాల అంజిరెడ్డి,గోదాసు పృథ్వీరాజ్,వనం చంద్రశేఖర్, జెల్ల వెంకటేష్, బొడ్డుపల్లి లింగయ్య, కోట సుధాకర్,కూనూరు కృష్ణ,ఎర్ర శేఖర్ గౌడ్,సాల్వేరు లింగం, గొలుసుల ప్రసాద్,కొమ్ము శేఖర్, మేడి శంకర్, గురుకు శివ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గిరిజన ఆడబిడ్డల సీత్లా భవాని పండుగ

- **వరంగల్ జిల్లా (లైవ్ ) అధ్యక్షులు మాలోతు దేవేందర్ నాయక్ జాదవ్**





**తొలి అక్షరం/నెక్కొండ జూలై 8:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని అజ్మీర మంగ్య నాయక్ తండ, గొట్లకొండ బడి తండా గ్రామపంచాయతీలో ఘనంగా సీత్ల భవాని పండుగ ఘనంగా నిర్వహించడం జరిగింది. బంజారాలు పవిత్రంగా నిర్మించే మొదటి పండుగ సిత్లా పండుగ బంజారా సంప్రదాయం ప్రకారం ఆషాడ మాసంలో తొలకరి విత్తనాలు, వేసిన తర్వాత సీత్లా భవాని పండుగను నిర్వహిస్తారు.వాన కాలంలో సిజనల్ వ్యాధులు ప్రజలకు రాకుండా సీత్ల భవాని కాపాడుతుందని, బంజారాల విశ్వాసం. పశువు, సంపద వృద్ధి చెందాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని అడవి సంపద తగ్గకూడదని, సీత్ల మాతకు ముక్కులు చెల్లిస్తారు. తండాల్లో సహజీవనం కొనసాగిస్తున్నారు. వారిలో పెద్ద మనుషులతో చర్చించి ఆషాడంలో ఒక మంగళవారం ఎంచుకొని సీత్ల పండుగను నిర్మిస్తారు.ఈ పండుగ ఏటా మంగళవారం రోజు మాత్రమే నిర్మించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం వరంగల్ జిల్లా లంబడా ఐక్యవేదిక (లైవ్ )అధ్యక్షులు మాలోతు దేవేందర్ ఆధ్వర్యంలో సీత్లా పండుగను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మాలోత్ శివలాల్, మాజీ సర్పంచ్ సరోజా– వెంకట్ నాయక్, తెరాస నాయకులు ప్రవీణ్,శ్రీను, రమేష్ డిసిసిబి బ్యాంక్ డైరెక్టర్ వీరన్న,శివలాల్,చైర్మన్ వెంకన్న, తండా పెద్ద మనుషులు తదితరులు పాల్గొన్నారు.

## విద్య ద్వారానే సమాజంలో ఉన్న అసమానతలను తొలగించవచ్చు

- **ఉన్నత విద్యలు.... విద్యార్థుల భవిష్యత్తుకు పూలబాటలు**
- **లయన్స్ క్లబ్ ఆధ్వరంలో పేద విద్యార్థులకి ఉచిత నోట్ పుస్తకాలు...**
- **నోట్ పుస్తకాలు పంపిణీ చేసిన బీజేవైఎం రాష్ట్ర నాయకులు వంశీ కృష్ణ..**





**తొలి అక్షరం/ఫరూఖ్ నగర్, జులై 08:** విద్య ద్వారానే సమాజంలో ఉన్న అసమానతలను తొలగించవచ్చని, చిన్నతనం నుంచే బాగా కష్టపడి చదివి ఉన్నత విద్యలు అభ్యసిస్తే ఆ ఉన్నత విద్యలే అందరి జీవితాలకు పూల బాటలుగా మారుతాయి అని బీజేవైఎం రాష్ట్ర నాయకుడు వంశీకృష్ణ అన్నారు. లయన్స్ క్లబ్ అఫ్ షాద్ నగర్ అధ్యక్షులు రాంచందర్ ఆధ్వర్యంలో ఫరూఖ్ నగర్ మండలం అన్నారం గ్రామం లోని ప్రైమరీ స్కూల్ లో పేద విద్యార్థులకి నోట్ పుస్తకాలను బీజేవైఎం రాష్ట్ర నాయకులు వంశీ కృష్ణ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమమంలో ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పిటిసి లయన్ సాయికృష్ణ , జోనల్ చైర్మన్ కమ్మదనం సందీప్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేవలం విద్య ద్వారానే సమాజంలో ఉన్న అసమానతలు తొలగించి ప్రతి ఒక్కరి అభివృద్ధి వైపు నడవచ్చని ఒక దేశ అభివృద్ధి గాని ఒక వ్యక్తి అభివృద్ధి గాని తరగతి నాలుగోడల మధ్యనే నిర్మించబడుతుంది కాబట్టి చిన్నారులు అందరు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకొని చక్కగా చదివి ప్రయోజకులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాలు రంగారెడ్డి, లయన్ మల్చలం మురళి, లయన్ గిరిబాబు, లయన్ బాలబ్రహ్మాచారి, బీజేపీ నాయకులు వినోద్ నాయక్, శివశంకర్, బొక్క కృష్ణ, లయన్ రెడ్యానాయక్, శ్రీనులు పాల్గొన్నారు.

## రామన్నపేటలో గుంతల మయంగా మారిన రోడ్లను వెంటనే మరమ్మత్తు చేయాలి

- **అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సులను నడపాలి**
- **సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య**



**తొలి అక్షరం/రామన్నపేట జులై 8:** రామన్నపేట మండల వ్యాప్తంగా అస్తవ్యస్తంగా మారి నరక కూపాలుగా మారుతున్న రోడ్లను వెంటనే ఆర్%డ%బి అధికారులు పర్యవేక్షించి మరమ్మతులు చేయాలని, అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సులను పునరుద్ధరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జిల్లాల పెంటయ్య డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో కూరేళ్ళ నరసింహ చారి అధ్యక్షతన జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మండల వ్యాప్తంగా గత సంవత్సరం కురిసిన వర్షాలకు రోడ్లు ధ్వంసమై గుంతల మయంగా మారి ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మనబోలు వేములకొండ రోడ్లలో బస్సులు పునరుద్ధరించాక విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారు. అన్ని ప్రధాన రూట్లలో రోడ్లు ధ్వంసం అయితే ఆర్ అండ్ బి అధికారులు నిధులు లేవని చేతులెత్తేస్తున్నారు తప్ప కనీసం తాత్కాలిక మరమ్మతులు చేయడానికి కూడా ముందుకు రావడంలేదని ఇప్పటికీ ఏ ఒక్క దగ్గర కూడా తట్టడు మట్టి పోసిన దాఖలాలు లేవని అన్నారు. రామన్నపేట నుండి అమ్మనబోలు రూటు మరియు కక్కిరేణి రుట్లలో రోడ్లు అధ్వానంగా తయారయ్యాయని ఆ రోడ్లను చూసి కనీసం గ్రామాల్లోకి బస్సులు కూడా రావడం లేదని వాపోయారు. వెంటనే అంతర్గత రోడ్ల సమస్యలు పరిష్కారం చేసి బస్సులు పునరుద్ధరించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బల్గూరి అంజయ్య, బోయిని ఆనంద్, కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు గన్నబోయిన విజయభాస్కర్, గౌరిగెసోములు, బావండ్ల పల్లి బాలరాజు,నాగటి ఉపేందర్,గాదె నరేందర్,ఎండి రషీద్,వేముల సైదులు, తొలుపునూరి శ్రీనివాస్,మేడి గణేష్, ఆవనగంటి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహబూబ్ నాయక్ తండాలో గిరిజన ఆడబిడ్డల సీత్లా భవాని పండుగ



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 8:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని మహబూబ్ నాయక్ తండా గ్రామపంచాయతీలో ఘనంగా సీత్ల భవాని పండుగ ఘనంగా నిర్వహించడం జరిగింది. బంజారాలు పవిత్రంగా నిర్మించే మొదటి పండుగ సిత్లా పండుగ బంజారా సంప్రదాయం ప్రకారం ఆషాడ మాసంలో తొలకరి విత్తనాలు, వేసిన తర్వాత సీత్లా భవాని పండుగను నిర్వహిస్తారు.వాన కాలంలో సిజనల్ వ్యాధులు ప్రజలకు రాకుండా సీత్ల భవాని కాపాడుతుందని, బంజారాల విశ్వాసం. పశువు, సంపద వృద్ధి చెందాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని అడవి సంపద తగ్గకూడదని, సీత్ల మాతకు ముక్కులు చెల్లిస్తారు. తండాల్లో సహజీవనం కొనసాగిస్తున్నారు. వారిలో పెద్ద మనుషులతో చర్చించి ఆషాడంలో ఒక మంగళవారం ఎంచుకొని సీత్ల పండుగను నిర్మిస్తారు.ఈ పండుగ ఏటా మంగళవారం రోజు మాత్రమే నిర్మించడం జరుగు తుంది. సీత్లా పండుగను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూక్యనరేష్, భూక్య సురేష్,రమేష్, స్వప్న దేవి,స్వరూప,మౌనిక , మరియు తండా పెద్ద మనుషులు పాల్గొన్నారు.

## మన్నన్ మోల్ సాబ్‌కి అంజయ్య యాదవ్ పరామర్శ



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 08:** షాద్ నగర్ పట్టణం నెహ్రూ నగర్ కాలనీ మోల్ సాబ్ మన్నన్ గారి సతీమణి మరణించిన విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్ళి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్... వారి వెంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజ్, నాయకులు జామీ, పిల్లి శేఖర్, జూపల్లి శంకర్ తదితరులు ఉన్నారు.

# కార్మికుల హక్కులను హరించే 4లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి..

- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ డిమాండ్..
- రేపు జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి..
- జీవో నెంబర్ 282ను రద్దు చేయాలి..




**తొలి అక్షరం/రామన్నపేట జులై 8:** సంఘాటీత, అసంఘాటీత రంగ కార్మికుల హక్కులను హరించే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకోవచ్చిన 4 లేబర్ కోడ్ లను వెంటనే ఉపసంహరించుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజున రామన్నపేట మండల కేంద్రంలో జరిగిన ఏఐటీయూసీ ముఖ్య నాయకుల సమావేశంలో ఇమ్రాన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 8 గంటల పని దినాన్ని 10 గంటలకు మారుస్తూ జీవో నెంబర్ 282ను తీసుకువచ్చి కార్మికులను బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తుందని వాటిని కార్మికులు ఐక్యంగా పోరాడి తిప్పి కొట్టాలని అయన పిలుపునిచ్చారు. కార్మిక చట్టాలను యధా విధిగా కొనసాగించాలని, కనీస వేతనం 26 వేలు మరియు కనీస పెన్షన్ నెలకు రూ 5 వేలు ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని, ప్రభుత్వ రంగ సంస్థల్లో 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఉపసంహరించుకోవాలి, స్కీమ్ వర్కర్ లను క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రత కల్పించాలనీ, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, ట్రాన్స్ పోర్ట్ రంగ కార్మికులైన లారీ, ఆటో, మరియు హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, 2019 మోటార్ వాహనాల చట్టాన్ని రద్దు చేయాలని, భారీగా పెంచిన ఇన్సూరెన్స్ చార్జిలను తగ్గించాలని, పోలీస్ మరియు ఆర్ టి ఏ అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. రేపు 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను విజయవంతం చేయాలని ఇమ్రాన్ పిలుపునిచ్చారు.సిపిఐ మండల కార్యదర్శి ఉట్కూరి నరసింహ, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు గొరిగే నరసింహ, మండల అధ్యక్షు లు బత్తుల సత్యం, ప్రధాన కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి దుర్యోధన్, నాయకులు పర్శ సుదర్శన్, ఉట్కూరి కృష్ణ, సి హెచ్ మల్లయ్య, తోటకూరి అంజయ్య, బండ స్వామి, గొరిగే రవి, మోటే నగేష్, పల్లె ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# బోడ అమృతతండాలో ఘనంగా సీత్లా భవాని పండుగ



**తొలి అక్షరం/మరిపెడ జూలై 8:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక బోడ అమృతతండా 5 వా వార్డు లో సిత్లా భవాని పండుగ ను తండా వాసూలు ఘనంగా నిర్వహించారు మంగళవారం ఉదయమే భవానికి అమ్మవార్లకు ప్రత్యేకమైన మందిరాన్ని ఏర్పాటు చేసి ఏడుగురు భవానీయులైన మేరమ్మ ,తుల్జా ,మంత్రాలు, కంకాళి ,హింగ్లా, ద్వలాగర్, శీతల భవాని,ల ప్రతిమను ఏర్పాటు చేసి డీజే చప్పుడ్లతో నృత్యాలతో కాలనీవాసులు అందరూ నైవేద్యాలు ఏర్పాటు చేసుకొని అమ్మవార్లకు సమర్పిస్తారు ఆ తరువాత అమ్మవార్లకు పూజలు నిర్వహించి మేకలను కోళ్లను బలియడం సంప్రదాయంగా భావిస్తారు ఈ బలిచిన మేకల నుండి తీసినటువంటి పేగులను అమ్మవారికి ఎదురుగా లుంకడియా విగ్రహానికి దానికి పేర్చి వాటి పైనుండి పశువులను గొర్రెలను మేకలను జంతువులను దాటించడం జరుగుతుంది. ఇలా దాటే దానినే దాటుడు పండగగా జరుపుకుంటారు కలరా వంటి మహమ్మారులు ప్రబలకుండా, ముఖ్యంగా పశువులకు ఎటువంటి అంటువ్యాధులు రాకుండా సీత్లా దేవి కాపాడుతుందని గిరిజనుల నమ్మకం.పశు సంపద వృద్ధి చెందాలని, పాడి పంటలు బాగా పండాలని, గ్రామస్తులు ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ ఈ పండుగను జరుపుకుంటారు. మానవులకు, ప్రకృతికి మధ్య ఉన్న బంధాన్ని సూచిస్తుంది, ప్రకృతి కరుణించాలని వేడుకుంటారు.సామూహికంగా ఈ పండుగను జరుపుకుంటారు, ఐక్యతను పెంపొందిస్తుంది. ప్రతి సంవత్సరం శీతల భవాని పండుగ ను జరుపుకోవడం ఆనవాయితీ. ఈకార్యక్రమం లో గూగులోత్ దస్రూ నాయక్ బోడ లింగీ ఇస్లావత్ జ్యోతి ఇస్లావత్ అచ్చుమ్మ గూగులోత్ కల్పన బానోత్ సేల్మి భుక్య బుజ్జి తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి


- ప్రయాణికుల పట్ల ఆటో డ్రైవర్లు మర్యాదగా ఉండాలి: ట్రాఫిక్ డిసిపి ఆర్.ప్రభాకర్ రావు

**తొలి అక్షరం/కాజీపేట జూలై 8:** రోడ్లపై ఆటోలు నడిపే ప్రతి ఆటో డ్రైవర్ తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ట్రాఫిక్ డిసిపి రావెళ్ల ప్రభాకర్ రావు సూచించారు. కాజీపేట పట్టణంలోని పారడైజ్ ఫంక్షన్ హాల్లో స్థానిక ట్రాఫిక్ సిఐ వెంకన్న అధ్యక్షతన నగరంలోని ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత ట్రాఫిక్ అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిసిపి ప్రభాకర్ రావు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ప్రయాణికుల ను భద్రంగా గమ్యం చేర్చాలి ప్రయాణికుల పట్ల ఆటో డ్రైవర్లు మర్యాదగా ఉండాలని ఉండాలని అన్నారు. ఆటో డ్రైవర్లు ఇష్టానుసారంగా రోడ్ల పై ఆటోలను నిలపరాదని ట్రాఫిక్ పోలీసులు సూచించిన అడ్డాలోనే నిలుపాలన్నారు. ప్రతి ఆటో డ్రైవర్ వాహన కాగితాలతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని యూనిఫామ్ తప్పకుండా ధరించాలని సూచించారు. అనుచిత వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ, ఆర్టీవో అధికారులు,ట్రాఫిక్ ఎస్ఐల తో పాటు కాజీపేట చౌరస్తా అడ్డ స్మార్ట్ అండ్ సేఫ్ ఆటో డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు దారా సూరి,రాంబాబు,అంజద్,శ్రావణ్, వినోద్,రహీం,చందు,జోషి, యాకుపాషా, మరియు ఆటో డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# ప్రజా సేవకు తమ రాజకీయ జీవితాన్ని అంకితం చేసి వారిలో నిస్వార్థ, నిఖార్సైన నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి

- వైఎస్ఆర్ సేవలు మరువలేనివి: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి
- వైఎస్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- జయంతి కార్యక్రమంలో పాల్గొన్న పలువురు కాంగ్రెస్ నాయకులు





**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 08:** ప్రజా సేవకు తమ రాజకీయ జీవితాన్ని అంకితం చేసి వారిలో నిస్వార్థ నిఖర్సైన నేతల్లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి అగ్ర గణ్యులని షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. 76 జయంతి సందర్భంగా షాద్ నగర్ చౌరస్తాలో పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, మైనార్టీ నాయకుడు మహ్మద్ ఇబ్రహీం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరై అనంతరం వైఎస్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకొనిరావడానికి మండు వేసవిని కూడా లెక్క చేయకుండా రాష్ట్రమంతా పాదయాత్ర చేసి పార్టీకి అధికారాన్ని కట్ట బెట్టిన ధీశాలి అని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వై. ఎస్.రాజశేఖర్ రెడ్డి పేరు స్ఫురణకు రాగానే ముందుగా అందరికి గుర్తుకు వచ్చేది అయన పంచె కట్టనీ,తెలుగు సంప్రదాయం అంటే ఆయనకు ఎక్కడలేని గౌరవం, అభిమానం అని పేర్కొన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పాటు పడ్డారనీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్, నేతలు రఘు నాయక్, కృష్ణ రెడ్డి, చెంది తిరుపతి రెడ్డి, జ్రుమద్ ఖాన్, ఇబ్రహీం, అందే మోహన్ ముదిరాజ్, వర్ష గౌడ్, కృష్ణవేణి, మురళీమోహన్(అప్పి), శ్రీనివాస్ యాదవ్, రఘుమా రెడ్డి, వెంకట్ కృష్ణ రెడ్డి, బాలరాజు గౌడ్, కొప్పునూరి ప్రవణ్,పులి మామడి రాజేష్ గౌడ్, మాధవులు, జయ ప్రకాష్, ఖదీర్, ముబారక్ అలీ ఖాన్,అందే శ్రీకాంత్, ప్రదీప్ ముదిరాజ్, సాయి కుమర్, మంగ అశోక్, కరుణాకర్, లింగారం యదయ్య , మహబూబ్, నెహ్రూ నాయక్, బాల గంగాధర్ తిలక్, ఇస్సాక్, రవి కుమార్, అన్వర్, శంకర్, లింగారెడ్డి గూడ అశోక్ పాల్గొన్నారు.

# తొలి అక్షరం కృషితో బడిలో చేరిన వలస కూలీల పిల్లలు

- రాష్ట్ర ప్రభుత్వానికి విద్యా కమిషన్ చైర్మన్ అకునూరి మురళికి డీఈవోకి కృతజ్ఞతలు





**తొలి అక్షరం/రామన్నపేట జులై 8:** రామన్నపేట మండల వ్యాప్తంగా ఉన్న వలస కూలీలు వారి యొక్క పిల్లలను విద్యకు చేయడం ద్వారా గుర్తించిన తొలి అక్షరం రిపోర్టర్ నోముల శంకర్ ఇట్టి విషయాన్ని తొలి అక్షరం చైర్మన్ , ఎడిటర్ పస్తం. సైదులు దృష్టికి తీసుకువెళ్లితొలి అక్షరం దినపత్రిక ద్వారావరుస కథనాలతో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి సార్ దృష్టికి యాదాద్రి జిల్లా డిఈఓ సత్యనారాయణ సార్ దృష్టికి రామన్నపేట ఎంఈఓ గవ్వ. జ్యోతి దృష్టికి తీసుకువెళ్లగా మండల వ్యాప్తంగా ఉన్న వలస కూలీలను రామన్నపేట ఎంఈఓ స్థానిక హెడ్మాస్టర్‌ల సహాయంతో వారిని గుర్తించడం జరిగినదిరామన్నపేట మండలం నీర్నేంముల గ్రామంలో తొలి అక్షరం రిపోర్టర్ అయిన నోముల శంకర్ ప్రభుత్వ పాఠశాల పేరెంట్ స్థానిక హెడ్మాస్టర్ రవి దృష్టికి విషయం తీసుకెళ్లి వలస కూలీలు నివసిస్తున్న ప్రాంతానికి వారిని తీసుకువెళ్లి వారితో మాట్లాడించి రాష్ట్ర ప్రభుత్వం విద్యకిస్తున్న అభిప్రాయాలను వారికి వివరిస్తూ చదువుకుంటే బంగారు భవిష్యత్తు ఉంటుందని మంచి ఉద్యోగాలు వస్తాయని ఈ సమాజంలో గొప్పగా బతకవచ్చు అని వివరించడం జరిగినది నోముల శంకర్ వారితో మాట్లాడుతూ తరతరాలుగా లేబర్ వృత్తి కాకుండా విద్య అనేది మన పిల్లల్ని ఉన్నత స్థానంలోకి తీసుకు వెళుతుంది రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మంచి భోజనం కల్పిస్తుంది విద్యార్థులకు కావలసినంత ఆట స్థలంతో పాటు వారికి ఫ్రీ బుక్స్ తో పాటు పుస్తకాలు కూడా ఇస్తూ రెండు జతల బట్టలు ఇస్తుంది మంచి పోస్ట్ కారం అందించడం ద్వారా విద్యార్థుల యొక్క భవిష్య త్తు చాలా బాగుంటుంది అని తెలపడం జరిగింది సుమారుగా 30 మంది పిల్లలను హెడ్మాస్టర్ రవి టీచర్ కృపారాణి సహకారంతో ఒక ఆటో మాట్లాడి వారిని ఈరోజు ప్రభుత్వ పాఠశాలలో పది మంది విద్యార్థులను చేర్పించడం జరిగినది ఒక పేరెంటుగా నోముల శంకర్ తన వంతు బాధ్యతగా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం జరిగింది వారికి కావలసిన పండ్లు కూడా తన సొంత ఖర్చులతో అందించడం జరిగినది విద్య అనేది ఈ సమాజంలో మనకు మంచి గుర్తింపు ఇస్తుందని విద్య ద్వారా ప్రపంచంలో మనం ఎక్కడైనా బతకవచ్చు అని వారి తల్లిదండ్రులకు వివరించడం జరిగినది ఇంత మంచి కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపిన రామన్నపేట తొలి అక్షరం రిపోర్టర్ నోముల శంకర్ పేరెంట్ ప్రభుత్వ పాఠశాల రామన్నపేట నీర్నంల


తొలి అక్షరం
మా అక్షరమే మీ ఆయుధంగా
తెలుగు దినపత్రిక

వలస కూలీల పిల్లల్ని తాత్కాలికంగా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి
- మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రామన్నపేట కంభంపాటి శ్రీనివాసులు గౌడ్

తొలి అక్షరం/రామన్నపేట జూలై 5: రామన్నపేట మండలానికి వరి నాట్లు వేయడానికి వచ్చిన వలస కూలీల పిల్లలను ఎన్నారం పల్లివాడ మునిపంపుల దుబ్బాక నీర్నంల శోభనాద్రిపురం లక్ష్మాపురం ఇంద్రపాలనగరం తదితర గ్రామాల్లో ఉన్న వారిని గుర్తించి దగ్గరలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో అధికారులు రవాణా సౌకర్యం కల్పించి తాత్కాలికంగా వారికి విద్య భోజనం అందించాలని తెలిపినారు బడి ఈడు పిల్లల్ని తప్పకుండా బడిలో చేర్పించాలని తెలిపినారు

www.tholiaksharam.com
06 Jul 2025 - Page 3



# 100 సంవత్సరాల చరిత్ర కలిగిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)






- షాద్ నగర్ నియోజకవర్గంలో ఫరూక్నగర్ మండల 6వ మహాసభ
- అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ .భూదాన భూములు భూ కబ్జాదారుల నుండి వాటిని కాపాడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్

**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 08:** రోజురోజుకు ప్రభుత్వ భూములు మరియు భూదాన భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని భూ కబ్జాదారుల నుండి వాటిని కాపాడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్ చేశాడు మంగళవారం నాడు ఎమ్మార్వో ఆఫీస్ పక్కన పెన్షనర్స్ హాల్ లో జరిగిన సిపిఐ ఫరూక్నగర్ మండల 6వ మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు రంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ భూములు మరియు భూదాన భూములు ఇతర మిగులు భూములో అసైన్డ్ భూములు వేలాది ఎకరాలు ఉన్నాయని ప్రభుత్వం పర్యవేక్షణ లేకపోవడం వల్ల భూ కబ్జాదారులు యదేచ్ఛగా ఆ భూములను ఆక్రమిం చుకొని కోట్ల రూపాయలు దండుకుంటు న్నారని ఆయన విమర్శించారు.సిపిఐ 100 సంవత్సరాల శతజయంతి ఉత్సవాలను రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన పట్టణ కేంద్రాలలో విస్తృతంగా సంబరాలను నిర్వహించాలని సిపిఐ చరిత్రను ప్రజలకు తెలిపే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని సిపిఐ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారుతెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తి ఆనాటి బ్రిటీష్ వలస పాలకులకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమ స్ఫూర్తితో ఈ దేశంలో విప్లవద్యమాలు జరుగుతున్నాయని ఆయన గుర్తు చేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఐ కార్యకర్తలు ప్రజలు ఆందోళన పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారురాబోయే కాలంలో జిల్లావ్యాప్తంగా భూ పోరాటాలు నిర్వహించి ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలను గుడిసెలు వేయించి భూ పోరాటం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ మహాసభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు ఫరూక్నగర్ మండల నిర్మాణ బాధ్యులు జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీను గారు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య చంద్రబాబు గోవింద నాయక్ రమేష్ రాజు శంకర్ తదితరులు పాల్గొన్నారు**నూతన కమిటీ ఎన్నిక** మండల కార్యదర్శిగా లింగం నాయక్ సహాయ కార్యదర్శి పవన్ చౌహాన్ రమేష్ వీరితోపాటు 9 మంది కార్యవర్గం 21 మందితో కౌన్సిల్ సభ్యులను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్టు జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య ప్రకటించారు.

# ప్రజా పాలన ప్రగతి బాట









**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూలై 8:** కృష్ణ ,గోదావరి నీళ్లపై శాసనసభలో చర్చించేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉంది.కెసిఆర్ చర్చకు రావాలి.రాష్ట్రం ఏమైనా పరవాలేదు కృష్ణ, గోదావరి నీళ్లు వాడుకోండని ఆంధ్రప్రదేశ్లో, నాడు సీఎం గా ఉన్న కేసీఆర్ ప్రకటించారా ?లేదా?ఈనెల 12 నుంచి రాష్ట్రవ్యాప్తంగా డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణీ.వడ్డీ లేని రుణాలతో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దుతాం గత ప్రభుత్వం కన్నా రెండు వేల మెగావాట్లు అత్యధికంగా విద్యుత్ సరఫరా చేస్తున్నాం. రెప్పపాటు అంతరాయం లేకుండా రాష్ట్రవ్యాప్తంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా జరుగుతుంది.రైతుల సంక్షేమం కోసం ఒక్క సంవత్సరంలోనే 70 వేల కోట్లు ప్రజా ప్రభుత్వం ఖర్చు చేసింది.లక్ష కోట్లు ఖర్చుపెట్టి కాలేశ్వరం కట్టి పది ఎకరాలకు కూడా నీళ్లు ఇవ్వలేదు. వాస్తవాలు బయటికి వస్తున్నాయని టిఆర్ఎస్ నేతలు అవాకులు, చవాకులు పేలుతున్నారు.10 సంవత్సరాల్లో లక్ష నుంచి రెండు లక్షల కోట్ల వరకు ఖర్చుపెట్టి పట్టుమని పది ఎకరాలకు నీళ్లు ఇవ్వని వారు కాలేశ్వరం వాస్తవాలు బయటికి వస్తున్నాయని వాటిని కప్పిపుచ్చుకునేందుకు టిఆర్ఎస్ నేతలు అడ్డగోలు మాటలు మాట్లాడుతున్నారు. వారు తప్పుడు మాటలు బంద్ చేయాలి మొన్న పార్లమెంటు ఎన్నికల్లో గుండు సున్నా వచ్చింది, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో, అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి డిపాజిట్ దక్కదని సంక్షేమ కార్యక్రమాలను ప్రజా ప్రభుత్వం ఇంటింటికి చేర వేసుకుంటూ ముందుకు పోతుందని, టిఆర్ఎస్ నేతలు అనవసరంగా ఎక్కువగా ఊహించుకొని సీఎం రేవంత్ రెడ్డి పై అవాకులు చవాకులు పేలవద్దని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం మహబూబాద్ జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన అనంతరం సోమ్లు తండాలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం ప్రసంగించారు.సీఎం రేవంత్ రెడ్డి గురించి ఏది పడితే అది మాట్లాడుతున్నారు. ఆయనకు బేసిన్ ల గురించి తెలియదని టిఆర్ఎస్ నేతలు ఇష్టా రీతిగా మాట్లాడుతున్నారు. ఆయనకు బేసిన్ల గురించి తెలియకపోతే కృష్ణ, గోదావరి బేసిన్ నీళ్లను ఈ రాష్ట్ర అవసరాల కోసమే వాడాలని ప్రజాభవన్ లో మొన్న పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో అందరికీ వివరించిన విషయాన్ని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో నీళ్ల విషయంలో ఈ రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆధారాలతో సహా చూపించారని డిప్యూటీ సీఎం తెలిపారు. బేసిన్లు లేవు, దేశజాలు లేవు రాష్ట్రంలో ఏమైనా పర్వాలేదు కృష్ణా, గోదావరి నీళ్లు వాడుకోండని పెద్దమనిషి కేసిఆర్ ఆంధ్రప్రదేశ్లో ప్రకటన చేసిన విషయాన్ని వీడియోలతో సహా సీఎం రేవంత్ రెడ్డి ప్రజాభవన్ లో చూపించారని తెలిపారు. కృష్ణా, గోదావరికి బేసిన్ ప్రాజెక్టుల్లో నీళ్ల గురించి లెక్కలతో సహా చర్చించడానికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభలో చర్చించడానికి సిద్ధంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే చెప్పారు, అదే విషయాన్ని మరోసారి చెబుతున్నాను కృష్ణ, గోదావరి జలాలపై అసెంబ్లీలో చర్చించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉంది పెద్ద మనిషి కేసీఆర్ చర్చకు రావాలని మరోసారి సవాల్ విసురుతున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. లక్ష కోట్ల పైబడి సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం ఖర్చు పెట్టిందని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటిస్తే వాస్తవాలను టిఆర్ఎస్ నేతలు జీర్ణించుకోవడం లేదు, నిజంగా వారికి రాష్ట్ర ప్రజల పట్ల బాధ్యత నిబద్ధత ఉంటే శాసనసభకు రండి లెక్కలు తీసుకొని రండి చర్చిద్దాం, ఎవరిది నిజమో, ఎవరిది అబద్దమో అని సీఎం రేవంత్ రెడ్డి పెద్దమనిషి కేసిఆర్ కు సవాల్ విసిరితే.. కెసిఆర్ సవాల్ స్వీకరించకుండా ఇంకొక ఆయన బయలుదేరారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పింది ఏమిటి? వీరికి అర్థమవుతుందా? ప్రెస్ క్లబ్ కు వచ్చి సవాల్ అంటే ఎట్లా? సీఎం రేవంత్ రెడ్డి సవాల్ స్వీకరించాలని ఆలోచన ఉంటే శాసనసభకు రావాలి రాష్ట్ర ప్రభుత్వం చర్చకు సిద్ధంగా ఉంది, టిఆర్ఎస్ నాయకత్వం మొత్తానికి తాను సవాల్ విసురుతున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు.కరెంటు కోతలు, ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతున్నాయని నోరు ఉంది కదా అని టిఆర్ఎస్ నేతలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు, మీ పాలనా కాలంలో ఉన్న కరెంటు డిమాండ్ ఎంత, ప్రస్తుత కరెంటు డిమాండ్ ఎంత చర్చకు సిద్ధమా అని డిప్యూటీ సీఎం సవాల్ విసిరారు.గత ప్రభుత్వ కాలంలో 17,162 మెగావాట్ల పిక్ డిమాండ్ ఉండగా ఈ సంవత్సరం మార్చిలో అదనంగా 2000 మెగావాట్ల విద్యుత్తు డిమాండ్ వచ్చిందని వివరించారు. 2000 మెగావాట్లు అదనపు డిమాండ్ వచ్చినప్పటికీ రెప్పపాటు కూడా కరెంటు కోతలు లేవు, రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్తు ఇస్తున్నాం, రాష్ట్రవ్యాప్తంగా నాణ్యమైన విద్యుత్తు సేవలు అందుతున్నాయని డిప్యూటీ సీఎం తెలిపారు. రైతాంగ సోదరుల కలలు నిజం చేయడానికి ఇచ్చిన మాట ప్రకారం మూడు నెలల్లోనే ప్రజా ప్రభుత్వం 21 వేల కోట్ల రైతుల రుణమాఫీ చేసింది, రుతుపవనాలు మొదలుకాగానే తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్లు రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో జవచేసి ప్రజా ప్రభుత్వం నిబద్దతను చాటుకుందని డిప్యూటీ సీఎం తెలిపారు. 10 సంవత్సరాల కాలంలో నాలుగు దఫాలుగా 25,000 చొప్పున టిఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ కింద రైతుల ఖాతాల్లో జమ చేస్తే అవి వడ్డీకే సరిపోలేదని డిప్యూటీ సీఎం అన్నారు.రైతులకు 24 గంటల పాటు ఉచిత విద్యుత్తు అందిస్తూ వారి పక్షాన రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం 12,500 కోట్లు విద్యుత్ సంస్థలకు చెల్లిస్తుంది, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు పథకం కింద ఈ రాష్ట్రంలో 50 యొక్క లక్షల మంది పేదలు ప్రయోజనం పొందుతున్నారని డిప్యూటీ సీఎం తెలిపారు.గిరిజనులు ఆత్మగౌరవంతో బతికేందుకు అటవీ హక్కుల చట్టం కింద పంపిణీ చేసిన భూములను సాగులోకి తీసుకువచ్చేందుకు ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి నల్లమల డిక్లరేషన్ పేరుతో ప్రారంభించారని డిప్యూటీ సీఎం తెలిపారు. పోడు రైతులకు ఉచితంగా సోలార్ పంపుసెట్లు స్ప్రింక్లర్లు, డ్రిప్పు, అవకాడో, వెదురు వంటి మొక్కలు మొత్తం ఉచితంగా అందించేందుకు 12,600 కోట్ల రూపాయలు కేటాయించినట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. మహిళలను గౌరవించుకోవడం మన సంస్కారం రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు డ్వాక్రా మహిళలకు ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించాలని నిర్ణయించి మొదటి సంవత్సరంలో 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశాం అన్నారు. ఈనెల 12 నుంచి 18 వరకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో వడ్డీ లేని రుణాలు పెద్ద ఎత్తున పంపిణీ చేయబోతున్నాం మహిళలందరినీ వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని ప్రజా ప్రభుత్వం కంకణం కట్టుకుందని తెలిపారు. పేద విద్యార్థులు ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో కూడిన విద్యను అప్పగించడానికి ఒక్కో పాఠశాలకు 200 కోట్లు కేటాయించి 25 ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునిక వసతులతో నిర్మిస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. భూమిలేని నిరుపేదల కోసం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ప్రతి సంవత్సరం 12 వేల రూపాయలు కూలీల ఖాతాలో జమ చేస్తున్నామని డిప్యూటీ సీఎం వివరించారు.రైతులు పండించిన సన్నధాన్యానికి 500 రూపాయలు చొప్పున బోనస్ చెల్లిస్తున్నాం, రాష్ట్రంలోని 29 లక్షల వ్యవసాయ పంపు సే ట్లకు రెప్పపాటు అంతరాయం లేకుండా ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నాం, రైతులందరికీ ఇన్సూరెన్స్ చేస్తున్నాం ఈ సంక్షేమ పథకాలు చేయడం పొరపాటా? అని డిప్యూటీ సీఎం ప్రశ్నించారు.

---

## భావి పౌరుల నిర్మాణానికి

# మార్గదర్శనం

- ఆరోగ్య కేంద్రాల సందర్శన...తనిఖీ
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు
- విద్యార్థులకు మానసిక ఆరోగ్యం అవసరం
- సైకియాట్రిస్ట్ డాక్టర్ భరత్ కుమార్






**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి. సైదులు),జూలై 8:** పాఠశాల విద్యార్థులు భారతదేశానికి భావి పౌరులు అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు అన్నారు.వరంగల్ జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు మంగళవారం నర్సంపేటలోని జిల్లా పరిషత్ మోడల్ హైస్కూల్లో నిర్వహించిన "స్ఫూర్తి" కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఆయన విద్యార్థులకు భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగడానికి అవసరమైన ముఖ్యమైన అంశాలపై ప్రసంగించారు.ఈ సందర్భంగా డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ... పాఠశాల విద్యార్థులు వారికి శారీరక, మానసిక స్థితి, శాస్త్రీయ దృక్పథం, ఆర్థిక సమస్యలపై అవగాహన వంటి కీలక మెళకువలు అలవర్చుకోవడం ద్వారా మంచి పౌరులుగా తయారవుతారని తెలియజేశారు. విద్యార్థులు స్వీయ అవగాహన,నైపుణ్యాలు,తోటి వారిపై సానుభూతి, సమస్యల పరిష్కార దిశగా నిర్ణయాలు తీసుకునే విధంగా ప్రవర్తిం చాలని సూచించారు.సరళమైన భావవ్యక్తీకరణ, సృజనాత్మక, తార్కిక ఆలోచనలు అలవర్చుకోవాలని ఉద్బోధించారు. అనంతరం విద్యార్థులకు కీలక సందేశం సైకియాట్రిస్ట్ డాక్టర్ భరత్ కుమార్ విద్యార్థులతో మాట్లాడుతూ....వారు సమస్యలను సాధారణంగా పరిష్కరించుకోవాలని,మానసిక ఒత్తిడికి లోను కాకుండా, ఎలాంటి ఉద్వేగాలకు గురికాకుండా, ఆత్మహత్యా ప్రయత్నాలు చేయకుండా ఉండాలని కోరారు.ప్రతి సమస్యను అర్థం చేసుకొని పరిష్కార మార్గాన్ని కనుగొనాలని సూచించారు. పరీక్షల పైన, వ్యక్తిగత సమస్యల పైన తక్కువ ఆలోచనతో, సమయస్ఫూర్తి లేకుండా, విశ్లేషించకుండా సంఘర్షణకు లోనవుతున్న విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితుల సలహాలు తీసుకొని సమాజంలో గౌరవంగా జీవించడానికి ప్రయత్నించాలని అన్నారు.వైద్య ఆరోగ్యశాఖ "టెలిమానస్" అనే కార్యక్రమం ద్వారా విద్యార్థులకు మానసిక కౌన్సెలింగ్ ఇవ్వడానికి నిరంతరం సిద్ధంగా ఉందని డాక్టర్ భరత్ తెలిపారు. సమస్యలు ఉన్న విద్యార్థులు వెంటనే 14416 నంబర్ను సంప్రదించి తగిన సలహాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ "స్ఫూర్తి" కార్యక్రమం విద్యార్థులకు వారి భవిష్యత్తుకు అవసరమైన విలువైన మార్గదర్శకాలను అందించింది. **ఆరోగ్య కేంద్రాల సందర్శన, తనిఖీ** "స్ఫూర్తి" కార్యక్రమం అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.సాంబశివరావు ఖానాపూర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మహిళా ఆరోగ్య క్లినిక్ను పరిశీలించారు. మహిళా ఆరోగ్య క్లినిక్లో అందించే సేవల రికార్డులను తనిఖీ చేశారు.అనంతరం, నర్సంపేటలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని పరిశీలించి, ఎన్ క్యూఎస్ (నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్) కోసం రూపొందిస్తున్న యాక్షన్ ప్లాన్కు తగు సూచనలు చేశారు.ఇటుకలపల్లిలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని కూడా సందర్శించి, అక్కడ అందించే సేవల గురించి వివరించి తగిన సూచనలు అందించారు.తమ విధులను సక్రమంగా నిర్వర్తించని ఉద్యోగులపై సిసిఎ (సెంట్రల్ సివిల్ సర్వీసెస్ (క్లాసిఫికేషన్ కంట్రోల్ అప్పీల్) నిబంధనల ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. బానోజిపేట ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ అరుణ్ చంద్ర,ఖానాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ జ్యోతి,ఎంఎల్హెచ్పి డాక్టర్ శ్రవణ్ కుమార్,డిప్యూటీ డెమో అనిల్ కుమార్,పాఠశాల ప్రధానోపా ధ్యాయులు శాంత కుమారి,ఉపాధ్యాయులు వజ్రం, నందగోపాల్, సుజాత, సుధాకర్,కుమారస్వామి, రవి, శ్యాంప్రసాద్,సిసి నాగ రాజ్, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

---

## పర్యావరణ పరిరక్షణ ఉద్యమంలో

# ట్రస్మా సంపూర్ణ మద్దతు

- ప్రకృతితో మమేకమే నిజమైన ఆనందం
- వ్యవస్థాపక అధ్యక్షులు డా.సిహెచ్ భద్ర,డబ్ల్యూ స్కూల్స్ ప్రోగ్రాం డైరెక్టర్ డా. ఎ.జోష్నారావు




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),జూలై 8:** ప్రపంచ పర్యావరణ సంస్థ (డబ్ల్యూఈఎస్) చేపట్టిన మహత్తర పర్యావరణ పరిరక్షణ ఉద్యమానికి తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. డబ్ల్యూఈఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర, డబ్ల్యూ స్కూల్స్ ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ ఎ.జోష్నారావుల ఆధ్వర్యంలో గత 14 సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా 3 వేల నుండి 5వేల పాఠశాలల్లో పర్యావరణ అవగాహన కార్యక్రమాలు, "ప్రకృతి మన ఉపాధ్యాయురాలు" ప్రతిజ్ఞ, ప్లాస్టిక్ వ్యతిరేక ఉద్యమం వంటివి నిరంతరం నిర్వహిస్తున్నారు. ఈ ప్రయత్నంలో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు ఇప్పటివరకు 1వేయి కి పైగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు.ఈ ఉద్యమంలో భాగంగా, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని మగ్దూమ్ నగర్ జగద్గిరిగుట్టలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి యాదగిరి అధ్యక్షతన చైతన్య విద్యానికేతన్ హైస్కూల్ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతపై ప్రత్యేక సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్లాస్టిక్ రహిత జీవన విధానం, ఆహార పదార్థాలలో ప్లాస్టిక్ లేకుండా జీవించడం వంటి అంశాలపై విద్యార్థులకు స్పష్టంగా వివరించారు.డాక్టర్ భద్ర మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ దైవాన్ని కాపాడటంతో సమానమని, పెరుగుతున్న కాలుష్యం నుండి మనల్ని, భవిష్యత్ తరాలను కాపాడుకోవడానికి పర్యావరణాన్ని పరిరక్షించడం తప్ప మరో మార్గం లేదని ఉద్ఘాటించారు. డాక్టర్ జోష్నారావు మాట్లాడుతూ...ఎంత సాంకేతిక అభివృద్ధి సాధించినా, ప్రకృతి ముందు మనమందరం సమానమేనని గుర్తు చేశారు. కృత్రిమ మేధస్సు పేరుతో ప్రకృతికి దూరంగా, సాంకేతికతకు దగ్గరగా జీవించడం వల్ల మనిషి తన ఆనందాన్ని, అస్తిత్వాన్ని కోల్పోతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. వారంలో కనీసం ఒక్కసారైనా ప్రకృతికి దగ్గరగా జీవించాలని, మొక్కలు నాటుతూ, కాలుష్యాన్ని తగ్గిస్తూ ప్రకృతితో మమేకం కావాలని పిలుపునిచ్చారు. నిజమైన దేశభక్తి, దైవభక్తి, ఆనందం, రోగాలు లేని జీవితం ప్రకృతి పరిరక్షణలోనే ఉన్నాయని ఆమె అన్నారు.ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి యాదగిరి మాట్లాడుతూ...తెలంగాణలోని ప్రతి పాఠశాల, ప్రతి విద్యార్థి, ప్రతి ఉపాధ్యాయుడు, ప్రతి ఒక్కరూ మానవజాతి మనుగడకు, జీవవైవిధ్య సంరక్షణకు జరుగుతున్న ఈ మహోద్యమంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు పర్యావరణ పరిరక్షణకు ప్రతిజ్ఞ చేశారు.